# సుమబాల

## అంతర్జాల పిల్లల మాసపత్రిక

01-04-2026 సంపుటి -1 ఏప్రిల్ సంచిక-4 రూ50/-



# సుమబాల

## అంతర్జాల పిల్లల మాసపత్రిక






## సుమబాల పరివారం


సంపుటి :1 ఫిబ్రవరి 2026 సంచిక:2

సంపాదకురాలు :అవుతు శ్రీవిద్య

సహ సంపాదకులు :ఈ శ్రీనివాస రెడ్డి

ముఖచిత్రం & ఏ ఐ చిత్రాలు :మోక్షదేవ్

గ్రాఫిక్స్:జ్ఞానిక

**చందా వివరాలు:**

సంవత్సర చందా రూ 500 (ఆన్లైన్ )

సంవత్సర చందా రూ 1000 (ప్రింట్)

ప్రకటనలు , చందాలకు మరియు రచనలు ,అభిప్రాయాలు

పంపవలసిన చిరునామా

sumathibalapatrika@gmail.com

ప్రచురణ

**సుమతి పబ్లికేషన్స్**

(RC NO.:538/2006 )

హౌస్ నం :26 -46 -79,వేణుగోపాల నగర్,

గుంటూరు ,ఆంధ్రప్రదేశ్




# మా విన్నపం ...

**సుమబాల.. బాలల చేతిలో సుమమాల**

చక్కని కథలతో.. ధారావాహికలతో.. అందమైన రంగురంగుల బొమ్మలతో జనవరి – 2026 సంచిక మీ ముందుకు వచ్చేసింది.

అచ్చులో కూడా అందుబాటులో వుంది మీ అభిమాన సుమబాల పత్రిక.


అప్పటి చందమామను గుర్తుకు తెచ్చేలా ఉత్తమ సంస్కారాలతో, అలనాటి చందమామకు రచనలు చేసిన అతిరథ మహారథుల సహకారంతో సుమబాల సృష్టి జరిగింది.

మీ అందరి ప్రోత్సాహ సహకారాలతో ఈనాటి బాలలకు కూడా, ఆనాటి చందమామను పోలిన సుమబాల పరిచయం చెయ్యడం సాధ్య పడుతుంది. ఈ బాలలు కూడా తమ బాల్యంలోని మధురిమలను మరువలేని జ్ఞాపకాలుగా మనలాగే మార్చుకోనివ్వండి.

ఈ సందర్భంగా గాలిబ్ పలుకులు స్ఫురణకు వస్తున్నాయి –

దేవుడితో అంటాడు – ఉందో లేదో తెలియదు నీ స్వర్గం తిరిగిచ్చేయ్ నా బాల్యం. తిరిగిచ్చేద్దాము వారికి ఆ అందమైన బాల్యాన్ని సుమబాల వారి చేతికి అందించి.

మీ ప్రియమైన చిన్నారులకు ఈ సాహితీ చందమామను కానుకగా అందివ్వండి. వారి ముఖంలోని సంతోషపు వెలుగులను మీ గుండెల్లో నింపుకోండి.





# లోపలి పేజీలలో .....


## చిన్నకధలు:

1. జిత్తుల మరి నక్క

2.చదువు విలువ

3.నక్షత్రాల రాణి

4.ముగ్గురు మిత్రులు

5. పాఠశా ల

6. పరుగు పందెం

7. సంబరం

8.ఉన్నదే సరిపోతుంది

## పెద్ద కధలు :

1. అద్భుత నిధి

2. కాకి నలుపు

## బాల గేయాలు:

1. మానవత్వపు ముద్దులం

2.సంఖ్యలు

3. తెలుగు బాలలు

8.బుర్రు పిట్ట

## బొమ్మల కధలు:

అలీ బాబా 40 దొంగలు

రాము & రోబో

## సైన్సు కధలు:

అబ్దుల్ కలాం

## నీతి కధలు:

అక్బర్ బీర్బల్ కధలు

తెనాలి రామకృష్ణ కధలు

ముల్లా నసీరుద్దీన్ కధలు

నీతి చంద్రిక కధలు

భేతాళ కధలు

## ధారావాహికలు :

మహాభారతం

త్రిటజ

శంభాజీ

## పోటీలు:

1.బొమ్మకు కధ

2.బొమ్మలు వేసి పంపండి

3. పజిల్




## ఇంకా ...


1.రోబో సంగతులు ,2.విహారి ,3.మెదడుకు మేత 4.వేమన పద్యాలు 5. సుమతీ శతకం 6.బొమ్మలు చేద్దాం 7. రంగులు వేద్దాం 8. కనుక్కోండి చూద్దాం 9. తేడాలు కనిపెట్టండి 10.చూడాల్సిన సినిమా 11.వండర్ కిడ్స్ 12. డబ్బు విలువ నేర్పుదాం






# సమాజం పట్ల బాధ్యత నేర్పుదాం

పిల్లలకు చిన్నతనం నుంచే సమాజం పట్ల బాధ్యత నేర్పాలి. అప్పుడే పెద్ద అయిన తరువాత తల్లిదండ్రుల పట్ల తమ బాధ్యత గుర్తేరుగుతారు .

చెట్ల పెంపకం , పరిసరాల శుభ్రత , కాలుష్యం వంటి విషయాల గురుంచి వారికి అవగాహన్ కల్పించాలి

చాల మంది తల్లి దండ్రులు ఈ విషయం లో వెనకబడి ఉన్నారు . పిల్లల ఎదురుగానే చెత్తని రోడ్ల మీద పారి వేస్తే , వారు అదే చేస్తారు . చెత్తను చెత్త కుందిల్లో వేయాలని వారికి చూపించాలి .ఇవన్ని చిన్న చిన్న విషయాలే కాని అవే వాళ్ళ మనసుల్లో నాటుకు పోతాయి .

అలాగే రోడ్డు మీద అమ్మే తిన్డుబందారాల్ గురించి కుడా తెలియ చెప్పాలి .ఆహరం లో కలిపే కల్తి పదార్ధాల పట్ల కుడా అవగాహన్ కల్పించాలి .

చిన్న పిల్లలకు కథలు చెప్పక పోయినా పరవాలేదు కాని , వారికి చిన్న చిన్న విషయాల పట్ల అవగాహన్ కల్పిస్తే ఉత్తమ పౌరులుగా మారతారు .

–సుమబాల



# తమాషాలెక్కలు

## గణిత వినోదం-1

పిల్లలూ!

ఈ నెల మరో గణిత పజిల్ ఆడదామా? మీకు నచ్చిన ఎన్ని అంకెల సంఖ్యనయినా ఒక చిన్న తెల్లకాగితం పై వ్రాయండి. ఇప్పుడు కొన్ని సోపానాలతో మీ అందరిచే 9 అంకెను రాబట్టిస్తాను చూడండి.

స్టెప్-1: ఆ సంఖ్యలోని అంకెలన్నింటిని మొత్తం చేయండి.


స్టెప్-2: అలా చేయగా వచ్చిన మొత్తాన్ని మొదట తీసుకున్న సంఖ్యలోంచి తీసివేయండి.

స్టెప్-3: తీసివేయగా వచ్చిన ఫలిత సంఖ్యలోని అంకెలమొత్తం చేయండి.ఇప్పుడు వచ్చిన ఫలితం ఒక అంకె వస్తే అది ఖచ్చితంగా *9* అవుతుంది.

స్టెప్-4: పై ఫలితం ఒకటి కన్నా ఎక్కువ అంకెల గల సంఖ్య అయితే మరల ఆ సంఖ్యలోని అంకెలను కలుపుకుంటూ వెళ్ళాలి.అలా చివరకు ఒక అంకె వచ్చేవరకూ ఆ సంఖ్యలలో అంకెలను కలుపుకుంటూ వెళ్ళితే ఖచ్చితంగా ఆ అంకె *9* మాత్రమే అవుతుంది.

ఉదా: మొదటగా తీసుకున్న సంఖ్య 645879 అనుకుందాం. ఈ సంఖ్యలోని అంకెలమొత్తం 39. ఈ 39 ని 645879 లోంచి తీసివేయగా 645840 వస్తుంది.ఈ సంఖ్యలోని అంకెలమొత్తం 27. మరల ఈ సంఖ్యలోని అంకెల మొత్తం చేస్తే చివరకు 9 వచ్చింది చూసారా! మరి మీరూ వేరు వేరు సంఖ్యలకు ప్రయత్నించండి.

-కొమ్ముల వెంకట సూర్యనారాయణ








# జిత్తులమారి నక్క !

నల్లమల అడవుల్లో ఓ జిత్తుల మారి నక్క నివసిస్తుండేది. అది తన తెలివితేటలను గూర్చి తన తోటి జంతువులన్నింటితో గొప్పలు చెప్పుకుంటూ ఉండేది. చెప్పిన సంగతులనే చెప్పి వాటికి ఎనలేని విసుగును కలిగిస్తుండేది. అంతేకాకుండా తనను కలిసిన జంతువుల రూపురేఖలను గూర్చి తెగడుతూ తన నోటికొచ్చినట్లుగా మాట్లాడుతూ వాటిని కించపరుస్తూ ఉండేది.

అనుకోకుండా ఒకనాడు ఆ జిత్తుల మారి నక్కకు ఏనుగు, ఒంటె, పులి , సింహము, కుందేలు ఎదురుపడ్డాయి. ఇంకేముంది తన తెలివితేటలు వాటి ముందు ప్రదర్శించుటకు తెగ ఆరాట పడిపోతూ,"మీరంతా నా సలహా కోసం వస్తున్నారని నేను ఊహించాను. ఇప్పటికైనా మీరు నా తెలివితేటలను గుర్తించి నా సలహా కోసం నా వద్దకు వచ్చినందుకు మీ అందరికీ నాద హృదయపూర్వక ధన్యవాదాలు అంటూ తన తోక ఊపుకుంటూ వాటి ముందుకు వచ్చి ఠీవిగా కూర్చొని"మిత్రులారా! మీ ఆకారాల వికారాలను మీ అందరికీ నేడు నేను తెలియజేస్తాను. జాగ్రత్తగా వినండి." అంటూ ఏనుగు వైపు చూసి మిత్రమా! గజ రాజా! నీకు ఆ భగవంతుడు ఎగుడు దిగుడు కొండలాంటి భారీ శరీరాన్ని ఇచ్చాడు. తామర తూడు డొప్ప ల్లాంటి చెవులను ఇచ్చాడు. గుడ్లగూబ కండ్లల్లాంటి చిన్న చిన్న కండ్లను ఇచ్చాడు. క్రమాకృతి లేని

అడ్డదిడ్డమైన కాళ్ళను ఇచ్చాడు. తల దిండులా ఉండే మెత్తని వికారమైన తొండమును ఇచ్చాడు. ఇన్ని ఇచ్చి కూడా నీ బుర్రలో తెలివిని పెట్టడం మర్చిపోయాడా భగవంతుడు." అంటూ ఆ తుంటరి జిత్తుల మారి నక్క వెక్కిరింతతో ఏనుగును దెప్పి పొడిచింది. తన తోటి జంతువుల ముందర ఆ జిత్తుల మారి నక్క మాట్లాడినందుకు పాపం ఆ ఏనుగు ఎంతో బాధపడింది.

అ !సింహం మామ! ఇప్పుడు నీ గురించి వివరంగా చెప్తా." ఆ భగవంతుడు ఈ అడవిలోని జంతువులకు రాజువు అయ్యేలా నీకు వరం ఇచ్చాడు. అంతేకానీ నీ తెలివితేటలతో నీవు ఈ జంతువులను పరిపాలించలేకపోతున్నావు. అదే నాలాంటి తెలివితేటలున్నా వారైతే చక్కగా పరిపాలన చేసేవారు. ఇప్పటికైనా నీవు తెలుసుకొని ప్రవర్తిస్తే



# కథ

మంచిది." అంటూ హీనంగా మాట్లాడింది.

అడవికి రాజు అయిన ఆ సింహం తోటి జంతువుల ముందర నక్క అన్న మాటలకు తలదించుకోవాల్సిన పరిస్థితి వచ్చినందుకు అది చాలా చింతించింది.

ఆ తరువాత ఆ జిత్తులమారి నక్క పులి వైపు తిరిగి"చూడు పులి బావ! ఇప్పుడు నీ గురించి వివరంగా చెబుతా! సావధానముగా విను. తెలివిగా ఆలోచించి నీ తెలివితేటలను పెంచుకో. గతంలో నీవు ఓ బ్రాహ్మణుడికి బంగారు కడియం ఇచ్చి ఏం లాభం పడ్డావో నీకు గుర్తుండే ఉంటుంది. ఆ అంటే ఊ అంటే గాండ్రించడం తప్ప నీకేమీ తెలియదు. దానికి కారణం నీ బుర్రలో ఆ భగవంతుడు తెలివితేటలను పొందుపరచకపోవడమే". అని అనగానే పాపం పులిరాజు పిల్లి రాజై గుడ్లు తేలేసింది.

ఒంటె మరియు కుందేలు ఏనుగును, సింహమును, పులిని గూర్చి నక్క అన్న మాటలు విని

ఈ అడవిలో పేరు ప్రఖ్యాతులతో తిరిగే అన్ని జంతువులను లెక్కచేయకుండా అడ్డదిడ్డంగా ఎట్లా బడితే అట్లా ఎగతాళి చేసుకుంటూ ఈ నక్క మాట్లాడితే మనం దానికి ఓ లేక్కా "మిత్రమా! ఇక ఇక్కడ ఉంటే మనకు కూడా శృంగభంగం తప్పదు. వెంటనే మన కాళ్లకు బుద్ధి చెప్పి ఇక్కడి నుండి వెళ్ళిపోదాం పదా అంది" ఒంటెతో కుందేలు.

"ఆగండి! ఆగండి! నా అనంగు మిత్రులారా! మీ జాతకం కూడా చెబుతాను అంటూ"కుందేలు మామా! గతంలో నీవు కూడా బుద్ధిలేని తనంతో తాబేలుతో పందెంలో పోటీపడి నీవు ఓడిపోయిన వైనం ఓసారి గుర్తు తెచ్చుకో. ఆ పందెంలో నీవు ఓడి పోవడానికి కారణం నీ బుర్రలో తెలివితేటలు లేకపోవడమే. అర్థం అయ్యిందనుకుంటా. ఆ తెలివితేటలు లేని నీ బ్రతుకు వ్యర్థం" అని నక్క అనగానే పాపం కుందేలు ఢీలా పడిపోయింది.

"ఇక నీ కథ చెబుతా ఓ వంకర టింకర కాళ్ళున్న ఓ ఒంటె బావగారు! మీరు ఓసారి సహారా ఎడారిలో ఎండమావులను చూసి మంచినీళ్ళని త్రాగబోయి బొక్క బోర్లా పడి దస్సిపోయిన నీవైనం గుర్తు తెచ్చుకుంటే ఇప్పటికి కూడా నాకు నవ్వొస్తుంది. నీ ఈ పరాభవానికి కారణం నీ బుర్రలో తెలివితేటలు లేకపోవడమే అని అనగానే ఒంటె చింతాక్రాంతంతో ఉండిపోయింది. ఇలా అన్ని జంతువులను నక్క ఎగతాళి చేస్తూ చెబుతున్న మాటలు విని ఏనుగు "నక్క బావ! మీరు ఈవేళ మా అందరి జాతకాలను సంపూర్తిగా విప్పి చెప్పి మమ్ముల అప్రమత్తం చేసినందుకు మా అందరి తరపున నేను ప్రత్యేక ధన్యవాదములు తెలుపుతున్నాను. నీ రుణం తీర్చుకునేందుకు రేపు మీకు నా ఇంటి వద్ద విందు ఏర్పాటు చేస్తున్నా మీరు తప్పకుండా రావాలి "అనగా ఆ జిత్తుల మారి నక్క ఓ తప్పకుండా వస్తాను మీరేమీ కంగారు పడవద్దు అంటూ తన తోక ఊపుకుంటూ అక్కడి నుండి వెళ్లిపోయింది.

మరునాడు ఆ నక్క ఆగమేఘాలపైన ఏనుగు ఇంటికి చేరుకుంది. విందు ఏర్పాటు పరిశీలించి తెగ సంబరపడిపోయింది. ఇది గమనించిన ఏనుగు "నక్క బావ! మీరు వెళ్లి కాళ్లు చేతులు కడుక్కొని రండి. అంటూ నీళ్ల చెంబును ఆ నక్కకు అందించింది. నక్క ఆనందంగా చెంబు అందుకొని చెంబులోని నీళ్లను తన నోట్లో పోసుకొని పుక్కిలించి ఊసింది. ముఖం కడుక్కొని వచ్చి వడ్డించిన విస్తరిముందు కూర్చుంది విస్తరిలోని పాయసం గుమగుమలాడిపోతుంది. ఆత్రుతతో పాయసాన్ని జుర్రుకుంది. కసాబిసా నమిలి మింగి బోసిగా దాని దవడలు అతుక్కుపోయాయి. నాలుక అటు ఇటు కదలలేక చాలా ఇబ్బంది పడ్డది. అంతలోనే తన ముఖానికి కాళ్లకు దురద పెట్టడం ప్రారంభమైంది. పాపం ఆ నక్క దవడలు కదలక అతుక్క పోవడంతో పాయసాన్ని తినలేకపోయింది. దురద పెట్టడం వల్ల ముఖం కాళ్లు చేతులు తన గోళ్ళతో గీక్కోవడం వల్ల రక్తం కారడంతో తెగ బాధ పడిపోయింది. ఇక అక్కడ ఆ వేషా దారాణతో ఉండలేక సిగ్గుతో తలవంచుకొని అక్కడి నుండి పలాయనం చిత్తగించింది. పరుగో పరుగు అంటూ వెళ్లిన ఆ నక్క ఇక మన జోలికి ఇక ఎప్పుడు కూడా రాదంటూ ఏనుగు తెగ నవ్వడం ప్రారంభించింది.

అప్పుడు సింహం, పులి ,ఒంటె, కుందేలు" ఓ ఏనుగు మామ! నీవు ఏం చేసావు? ఆ జిత్తుల మారి నక్క ఇక్కడి నుండి ఎందుకు పలాయనం చిత్తగించింది? అని అవి అడగగా"అసలు విషయం చెబుతా వినండి. కాళ్లు చేతులు ముఖం కడుక్కునే నీళ్లలో కాకి బాబాయ్ ఇచ్చిన దురద గుంట ఆకుల రసమును కలిపాను. ఇక పాయసంలో

# కథ

నెమలిమామ తెచ్చి ఇచ్చిన చూయింగం ద్రావణాన్ని కలిపాను. దురద గుంట ఆకుల రసం వల్ల మా నక్క కాళ్లు చేతులకు ముఖమునకు దురద మొదలయింది. పాయసం తినబోవుగా చూయింగ్ వల్ల దాని దవడలు అతుక్కొనిపోయాయి. ఆహారం మింగలేక దురద బాధపడలేక అది ఇక్కడి నుండి పలాయనం చితగించింది అని వివరంగా చెప్పింది వాటికి ఏనుగు. "భలే భలే ఏనుగు మామ! ఆ జిత్తుల మారి నక్క తిక్క బాగా కుదిరించావు. ఇక ఎప్పటికీ అది ఇక జన్మలో కూడా మన జోలికి రాదు అంటూ ఆనందంగా అవి నవ్వుకున్నాయి.

ఇక పొద్దు పోయింది ఎవరింటికి వాళ్లు వెళ్దాం పదండి అంటూ అవి అక్కడి నుండి తప్పుకున్నాయి.

–. గుర్రాల లక్ష్మారెడ్డి"

## బాల గేయం

### సంఖ్యల స్థాన విలువలు

దండమొక్కటి నీకు దండి దాసులు దర్ప

రెండు దండంబులు పుండరీక

మూడు దండంబులు మురహరి నీకును

నాల్గు దండంబులు నళినాభ

ఐదు దండంబులు హరిహరి నీకును

ఆరు దండంబులు అప్రమేయ

ఏడు దండంబులు ఏకోజనార్ధనా

ఎనిమిదవ దండంబు వేంకటేశ

తొమ్మిదో దండంబు తోరంపు లక్ష్మీశ,

పదియవ దండంబు పరమ పురుష

నూరు దండంబులు చాణూర మర్ధన

వేయి దండంబులు వేంకటేశ

లక్ష దండంబులే మీకు పక్షి గమన

కోటి దండాలు మీకు కోమలాంగ

అనంత దండంబులే మీకు లబ్ధిశయన

అమేయ మచింత్య దండంబులు అభయ హస్త

భూరి దండంబులే మీకు భోగిశయన

గుర్రాల లక్ష్మారెడ్డి,

# కథ






## చదువు విలువ

మండల జిల్లా పరిషత్ ప్రాథమిక పాఠశాలకు కొత్తగా బదిలీ అయ్యి వచ్చిన సూర్య నారాయణ మాస్టరు తరగతి గదికి వెళ్ళగానే పిల్లలు లేచి నమస్కరించారు.

మాస్టారు తనను తాను పరిచయం చేసుకుని పిల్లల్ని వాళ్ళ పేర్లు చెప్పమన్నాడు. అందరు వాళ్ళ పేర్లు చెప్పిన తర్వాత ఒక్కక్కరిని మీ నాన్నలు ఏమి పని చేస్తారు అని అడిగాడు.

“మా నాన్న పోలీస్, పాల వ్యాపారి, కిరాణా కొట్టు, ఇస్త్రీ చేస్తాడు, క్షురకుడు , కొందరి నాన్న లేదు అమ్మ కూలి కి వెళ్తుందని “ చెప్పారు.

చివరిగా రాణి అనే అమ్మాయి లేచి “మా నాన్న చెప్పులు కుడతారు సర్. మా స్కూల్ పిల్లల చెప్పులు తెగిపోయినా , బ్యాగులు తెగిపోయినా ఊరకనే కుట్టిస్తారు సర్. ఎందుకంటే అవి లేకపోతే వాళ్ళు బడికి చదువుకోవడానికి రారు కదా సర్. మా నాన్న ఎప్పుడు చెప్తా ఉంటాడు సర్ – వాళ్ళ అమ్మ నాన్న కష్ట పడి కూలి పనులు చేసుకునే వారట. మా నాన్నకి చదువంటే చాల ఇష్టం అంట. వాళ్ళు మా నాన్నని చదివించి లేకపోయారు.


అందుకని నేను బాగా చదవాలని నాన్న ఎప్పుడు చెప్తా ఉంటాడు. నా లాగా అందరు చదువుకోవాలని మా నాన్న అందరికి సహాయం చేస్తుంటాడు సర్” అనగానే గిరి అనే పిల్లవాడు లేచి “మా నాన్న కూడా అంతే సర్. సైకిల్స్ రిపేర్ చేస్తాడు. మా

స్కూల్ పిల్లలకు డబ్బులు తీసుకోకుండా పంక్చర్స్, రిపేర్ చేస్తాడు. ఎందుకంటే వాళ్ళు ఎప్పటికి బడికి నిలపకుండా రావాలని అలా చేస్తుంటాడు. మా నాన్నను, రాణి వాళ్ళ నాన్న గురించి తెల్సుకున్న కొందరు పిల్లల నాన్నలు పిల్లలకు నోటుపుస్తకాలు, పెన్సిళ్లు కొని తెచ్చి ఇస్తుంటారు సర్ “ అని అన్నాడు.

సూర్యనారాయణ మాస్టారు “ మీ నాన్నలు చదువుకోలేకపోయినా , చదువు విలువ తెలుసు. అందుకే వాళ్ళు తగిన సహాయం చెయ్యడం వలన స్కూల్ పిల్లలు అంతా స్కూల్ కి నిలపకుండా రావడం సంతోషం గా ఉంది.

వాళ్ళు చేసే గొప్ప పని ఇంకా కొంత మందికి స్ఫూర్తి ని ఇవ్వడం విశేషం.” అని రాణి, గిరి లకు మాస్టారు చప్పట్లు కొట్టించారు.

**-కాంచనపల్లి ద్వారకానాథ్**



## పెద్ద కథ



# అద్భుతనిధి

ఏడవ తరగతి చదువుతున్న అనిరుధ్ వేగంగా నడుస్తున్నాడు. స్కూల్ నుంచి బయటకు రాగానే ఎవరికీ తెలియకుండా ఊరవతల ఉన్న నెమళ్ల గుట్టమీదకి వెళ్లిపోయి తొందరగా చీకటి పడక ముందే తాతయ్య చెప్పిన రహస్యమేమిటో కనుక్కొని వచ్చేయాలని ఆ అబ్బాయి ఆత్రం. అసలు ఆ రోజు వాళ్ళ తాతయ్య అలా అనిరుధ్ ని ఊరిస్తూ అలా చెప్పి ఉండకపోతే తనకి ఇన్ని తిప్పలు వచ్చేవి కావు. ఆలోచించుకుంటూనే వేగంగా నడుస్తున్నాడు అనిరుధ్.

★★★

ఆరోజు ఆదివారం కావడంతో లేటుగా బద్ధకంగా నిద్ర లేచాడు అనిరుధ్. లేచేసరికి ఇంట్లో అందరూ లేచి స్నానాలూ, పానాలూ కానిచ్చేశారు. నెమ్మదిగా తన దగ్గరకు వచ్చిన అనిరుధ్ తో "కన్నా! ఇప్పుడు లేచావా! తొందరగా బ్రష్ చేసుకుని రా నాన్నా! నీకు టిఫిన్ ఇస్తాను." అన్నది అనిరుధ్ వాళ్ళమ్మ.

అనిరుధ్ బద్ధకంగానే పెరట్లోకి వెళ్ళి నూతి గట్టు దగ్గర బ్రష్ చేసుకోవడం మొదలు పెట్టాడు. ఇంతలో బయట కోయదొర అరుపులు వినబడ్డాయి.

"అంబపలుకు..జగదంబ పలుకు..తల్లి పలుకు.. మా తల్లి పలుకు..కొండ మీది దుర్గమ్మ పలుకు..కోనలోని మరిడమ్మ పలుకు..పుంతలోని గౌరమ్మ పలుకు.. నెమళ్ళగుట్ట మీదిమంత్రాల మర్రి పలుకు...జరిగింది చెప్తాం...జరుగుతున్నది చెప్తాం...జరగబోయేది చెప్తాం.. తల్లీ... అంబా..జగదంబా పలుకు." మాట ఎక్కడా ఆగకుండా చెప్పడం సాగించాడు ఇంటి ముందు నిలబడ్డ కోయదొర.

అనిరుధ్ వాళ్ళ నాన్నమ్మ నవ్వుకుంటూ చేరెడు బియ్యం, ఏవో రెండు కూరగాయలూ, పప్పూ అన్నీ ఒక చేటలో తీసుకువెళ్ళి కోయదొరకిచ్చింది. దొర పరమానందభరితుడై నాన్నమ్మని దీవించాడు.

"కలకాలం బిడ్డా,పాపలతో,మనుమలతో,ధన ధాన్యాలతో సల్లగుండు లక్ష్మీ తల్లీ!" అని దీవించి, "అంబ పలుకు..జగదంబ పలుకు...జరిగింది చెప్తాం.." అంటూ మళ్ళీ తన పద్ధతిలో రాగం తీయబోయాడు.

"ఈ సారికి వద్దులే దొరా! మళ్ళీ ఎప్పుడైనా



# పెద్ద కథ

చెప్పుదువు గాని." అంటూ అతన్ని పంపించేసింది నాన్నమ్మ. పెరట్లో బ్రష్ చేస్తూనే ఇవన్నీ చూస్తున్నాడు అనిరుధ్. పెరట్లో ఓ మూలగా ఉన్న బావి దగ్గర్నించి బయటి గుమ్మమూ, మొత్తం వీధీ చక్కగా కనిపిస్తాయి మరి.

కోయదొర చెప్పేవన్నీ శ్రద్ధగా విన్న అనిరుధ్ కు అన్నీ అర్థమయ్యాయి గాని, 'నెమళ్ళ గుట్ట మీది మంత్రాల మర్రి పలుకు' అన్న మాట ఆశ్చర్యంగా తోచింది. ఆ ఊరి చివర ఉత్తరాన నెమళ్ళ గుట్ట ఉందని తెలుసు కానీ, అక్కడో మర్రి చెట్టు ఉందనే సంగతీ, అది మంత్రాల మర్రి అనే సంగతీ అతనికి తెలియనే తెలియదు. బ్రష్ చేయడం ఆలస్యం, తాతయ్య దగ్గరకు పరిగెత్తాడు అనిరుధ్. "తాతయ్యా! తాతయ్యా! మన ఊళ్ళో నెమళ్ళ గుట్ట మీద మంత్రాల మర్రి ఉందా?" ఆశ్చర్యంగా అడిగాడు.

తాతయ్య నవ్వుతూ అన్నాడు. "ఉంది గానీ కన్నా! నువ్వు ముందు స్నానం చేసి, దేవుడికి దణ్ణం పెట్టుకొని టిఫిన్ తినేసి స్కూలు కెళ్ళిపోయి రావాలి. అప్పుడు దాని గురించి చెపుతాను."

"అయ్యో! తాతయ్యా! ఈ రోజు ఆదివారం, స్కూల్ లేదు. నేను ఎక్కడికీ వెళ్లనక్కరలేదు. చెప్పు తాతయ్యా!" గట్టిగానే అడిగాడు మనవడు.

"అయినా సరే! నాకు శలవు లేదుగా! నేను పొలం వెళ్ళి పనులు చూసుకోవాలి. కథలూ, కబుర్లూ అన్నీ రాత్రి పడుకోబోయే సమయం లోనే!" తేల్చి చెప్పేశాడు తాతయ్య. అలాగ రాత్రి దాకా ఊరించి తాతయ్య చెప్పినదేమిటంటే ఊరవతలి నెమళ్ళగుట్ట మీద నిజంగానే ఒక మర్రి చెట్టు ఉన్నదనీ, అక్కడికి ఎవరూ వెళ్లకూడదనీ, వెళితే చాలా ప్రమాదమనీ.

అంతా శ్రద్ధగా విన్న అనిరుధ్ అడిగాడు. "ఏం ప్రమాదం తాతయ్యా!" అని.

"చాలా ప్రమాదం నాన్నా! చాలా వందల ఏళ్ల క్రితం ఈ ఊరిని రాజధానిగా చేసుకుని ఒక రాజ్యాన్ని పాలించిన రాజు ఒక అద్భుతమైన నిధిని ఎక్కడో దాచి ఉంచాడంట. ఆ నిధి ఉన్న చోటికి వెళ్ళే రహస్య మార్గం తాలూకు వివరాలు ఆ మర్రిచెట్టు తొర్రలో ఉంచి వాటిని మంత్రాలతో బంధించారంట. అక్కడికి వెళ్లాలంటే, ఆ రహస్యం తెలియాలంటే ఒంటరిగానే వెళ్ళాలంట. అయితే ఈ ఊరికి మేలు చేద్దామనే చిత్తశుద్ధి, నమ్మకము ఉన్నవాళ్లే ఆ మర్రిని చేరుకోగలరు. లేనివాళ్ళు అంతదూరంలోనే ఆగిపోయేలా ఆ చెట్టు మీది బ్రహ్మ రాక్షసి భయపెడుతుందంట. ఇప్పటికి చాలా మంది ఆ నిధి గురించి అక్కడకి వెళ్ళడానికి ప్రయత్నించి అల్లంత దూరంలోనే భయపడి ఆగిపోయారు. అందుకనే ఆ మంత్రాల మర్రి అంటే అందరికీ భయం." అంటూ ముగించాడు తాతయ్య.

"నువ్వు ఇందాక అన్నావే! కొన్ని మాటలు అర్థం కాలేదు తాతయ్యా! చిత్తశుద్ధి అంత ఏమిటి? అక్కడకు బ్రహ్మరాక్షసి ఎలా వచ్చింది? రాజు గారే పెట్టించారా?" రకరకాల ప్రశ్నలు సంధించాడు అనిరుధ్.

తాతయ్య నవ్వాడు. "బాబూ అనిరుధ్! బ్రహ్మరాక్షసి సంగతీ, మంత్రాల సంగతీ అందరూ అనుకోగా విన్నవి. నిజమెంతో ఎవ్వరికీ తెలియదు. అందరికీ అక్కడికి వెళ్ళడానికి భయమే కదా! ఇక ఇంకొక మాటన్నావు చూడు. చిత్తశుద్ధి అంటే ఏమిటంటే నీ మనస్సులో గట్టిగా అనుకున్నది అలాగే చెయ్యడం అన్న మాట. ఉదాహరణకి, నువ్వు మన ఇంటి పెరట్లో మొక్కలు వేయాలని అనుకుంటే అందరూ నిన్నేమన్నారు? చిన్నపిల్లాడివి నీకెందుకు ఈ పనులు! అని అన్నాకూడా నువ్వు ఇది మంచి పని అనుకొని చేసేశావు కదా! దానినే చిత్తశుద్ధి అంటారు." వివరించాడాయన. "ఓహో! అలాగా!" అర్థమయినట్టు తల ఊపుతూ అన్నాడు అనిరుధ్.

★★★

అది మొదలు అనిరుధ్ మనసులో ఒకటే ఆలోచన. ఆ మంత్రాల మర్రి దగ్గరకు వెళ్ళి ఎలాగైనా ఆ రహస్యం ఏమిటో తెలుసుకోవాలి. నిధి ఎక్కడుందో కనుక్కుంటే మన ఊరికి ఉపయోగం కదా! అనుకున్నాడు. అయితే తను ఒంటరిగా అక్కడికి వెళ్లాలంటే ఇంట్లో వాళ్లు ఎవరూ పొరపాటున కూడా ఒప్పుకోరు. వాళ్లకి తెలియకుండానే వెళ్ళాలి.

మరి నాలుగు రోజులకు అనిరుధ్ ఎదురు చూస్తున్న అవకాశం వచ్చింది. స్కూల్లో చివరి పీరియడ్ సోషల్ స్టడీస్ మాస్టారు గారు ఆ రోజు లీవ్ కావడంతో వేరే డ్రాయింగ్ మాస్టర్ గారు ఆ క్లాసుకు వచ్చారు. ఆయన

# పెద్ద కథ



చెప్పడానికి ఏమీ లేక అందరినీ నిశ్శబ్దంగా కూర్చోమని ఆదేశించారు. ఐదు నిమిషాలు ఆగక అనిరుధ్ లేచి "మేష్టారండీ! ఈ రోజు మా ఇంటికి మా అత్తయ్యా, మామయ్యా వాళ్ళు వస్తున్నారండీ! ఎలాగూ క్లాసు లేదు కదా! నన్ను ఇంటికి పంపేయండి!" అంటూ దాదాపు బ్రతిమలాడినట్టుగా అన్నాడు. మేస్టారు కూడా అనిరుధ్ గురించి బాగా చదువుకునే పిల్లవాడు అని తెలిసిన వాడవ్వడం చేత వెంటనే ఒప్పుకున్నారు. అప్పుడు అనిరుధ్ ఇక ఎవరికీ తెలియకుండా నెమళ్ళ గుట్టకు బయలుదేరాడు.

★★★

నెమళ్ళ గుట్ట ఊరి చివర ఉంది. స్కూలు నుంచి చాలా దూరం కావడంతో అనిరుధ్ కు కొద్దిగా అలసట వస్తోంది. అంతలో బాట అంతమై పోయింది. దూరంగా నెమళ్ళ గుట్ట కనిపిస్తోంది. అక్కడికి వెళ్లాలంటే ఎదురుగా ఉన్న పొలం దాటాలి. పొలానికి అడ్డం పడి నడవడం మొదలు పెట్టి కొద్దిసేపట్లోనే పొలం దాటేశాడు. పొలం దాటగానే దాని ప్రక్కన ఉన్న పంటకాలవ కొద్ది పాటి వెడల్పుగానే ఉంది. అది లోతుగా కూడా ఉంటుందని అనిరుధ్ కు తెలుసు. దాటడానికి వీలుగా దాని మీద ఒక తాటి బోదె వేసి ఉంది. అనిరుధ్ జాగ్రత్తగా దాని మీదికి ఎక్కి నడవసాగాడు. సగం దూరం వెళ్ళాక ఎందుకో కిందికి చూశాడు. అంతలోతులో నీళ్ళున్నాయి.తనేమో చాలా ఎత్తులో సన్నగా ఉన్న బోదె మీద ఉన్నాడు. చాలా భయం వేసింది. ఒక్క నిమిషం తాతయ్య చెప్పిన మాటలు గుర్తు తెచ్చుకున్నాడు. చిత్తశుద్ధి ఉంటే బ్రహ్మరాక్షసే ఏం చేయలేనప్పుడు ఈ నీళ్ళేం చేస్తాయి? ధైర్యంగా ముందుకు నడిచి కాలువను దాటేసి విజయగర్వంతో ముందుకు నడిచాడు. దూరంగా కొండ మీద నక్కలు కాబోలు అరుస్తున్నాయి. అనిరుధ్ కు కొద్దిగా భయంగా అనిపించింది. వెనక్కు తిరిగి చూశాడు. తన నీడ పొడుగ్గా సాగి చెట్లనీడలతో కలిసి జీబూతంలా భయపెట్టింది."అమ్మయ్యో!" అనుకున్న అనిరుధ్ ఒక్క సారి నాన్నమ్మ చెప్పిన ఆంజనేయ దండకం చదువుకుని ముందుకు సాగిపోయాడు.

అలా నడిచిన అనిరుధ్, ఫర్లాంగు కన్నా తక్కువ దూరం నడవగానే మర్రిచెట్టు దగ్గరకు చేరుకున్నాడు. అది చాలా వందల ఏళ్ల నాటి మర్రి చెట్టవ్వడంతో చాలా లావాటి కాండాన్ని కలిగి ఉంది. చుట్టూ ఎన్నో ఊడలు దిగి ఉండి ఒక్కొక్క ఊడా ఒక్కొక్క మర్రి చెట్టులా కనిపిస్తున్నది. అనిరుధ్ ఎట్టకేలకు అసలు మర్రి చెట్టు కిందకు చేరుకున్నాడు. తాతయ్య చెప్పినట్టు అక్కడ బ్రహ్మరాక్షసీ లేదు, భయం కలిగించే ఎటువంటి శబ్దాలూ రావడం లేదు. ధైర్యంగా చెట్టు దగ్గరకంటా వెళ్ళిన అనిరుధ్ కు ఆ చెట్టులో ఒక పెద్ద తొర్ర కనిపించింది. అందులోకి తొంగి చూశాడు . తొర్ర లోపలనుండి నీలం రంగు వెలుతురు వస్తోంది. ఏమిటా అని లోపలికి చెయ్యి పెట్టాడు. చేతికి పుస్తకంలాంటిది తగిలింది. బయటకు తీసి చూస్తే అది నిజంగా పుస్తకమే. అయితే దానిలో మామూలు పుస్తకాలలో లాగా కాగితాలలాంటివి లేవు. ఒక రకం వస్త్రంతో ఉన్న పుటల మీద నీలిరంగు మెరుపుల అక్షరాలతో ఏదో వ్రాయబడి ఉన్నది. అనిరుధ్ ఆసక్తిగా చదవడం ప్రారంభించాడు.

"రాజ రాజ మార్తాండ, రాజ గంభీర,అరి వీర భయంకరులైన శ్రీచక్రరాజ్యాధిపతి యైన శ్రీశ్రీశ్రీ ప్రతాపవర్మ మహారాజులు వ్రాయించిన శాసనము.

నా ఈ రాజ్యమూ, ఈ రాజ్యమును ఏలుతున్న నేను, మున్ముందు ఏల బోయే రాజులూ శాశ్వతము కాదు. అందుచేత మేము అందరమూ నశించినా, మునుముందు తరాలకు పనికి వచ్చే విధంగా నేను ఒక అపురూప నిధిని తయారు చేసి సిద్ధం చేసి ఒక రహస్య ప్రదేశం లో దాచాను. ఆ రహస్య ప్రదేశపు మార్గం ఇక్కడ సూచించాను. ఈ పటాన్ని అర్థం చేసుకొని ఆ నిధిని చేరుకున్నవారికే అది సొంతమవుతుంది. ఆ నిధిని ఈ రాజ్య ప్రజలకోసం వాడేవారే ఈ నిధిని చేరుకునే అవకాశం ఉండాలని నేనే అనేకమంది వేగులద్వారా అనేక కట్టుకథలు ప్రచారం చేయించాను. అవి అన్నీ నిజం కాదు. ఈ నిధిని చేరుకున్నవారిని ఆ భగవంతుడు అన్ని విధాలా కాపాడాలని ఆశీర్వదిస్తున్నాను."

ఇది చదివిన అనిరుధ్ కి వెంటనే తాతయ్య చెప్పిన విషయాలన్నీ విప్పి చెప్పినట్టు అర్థమైపోయాయి. బ్రహ్మరాక్షసీ, తలకాయీ ఏమీ లేవు. అన్నీ ఉత్తుత్తినే అన్న మాట తేలిపోయింది.

# పెద్ద కథ

చేతిలో మ్యాప్ తీసుకుని శ్రద్ధగా పరిశీలించాడు. కొద్దిసేపట్లోనే అనిరుధ్ చురుకైన బుర్రకి ఆ ప్లాన్ అర్థమయ్యింది. దానిలోని దారి వెంబడి గుర్తుల గురించి వెతుక్కుంటూ ఒక చోటికి చేరుకున్నాడు. అది చివరి మజిలీ. అక్కడ చేతిలో చక్రం ధరించి ఉన్న విష్ణుమూర్తి విగ్రహం ఉన్నది. ఆ చక్రాన్ని గడియారపు వ్యతిరేకదిశలో తిప్పాలి. అనిరుధ్ అదే విధంగా తిప్పాడు. ఆశ్చర్యకరంగా ఆ విగ్రహం ప్రక్కకు తిరిగిపోయి ఒక ద్వారం కనిపించింది. అనిరుధ్ సంభ్రమంతో ఆ ద్వారం తెరిచి లోపలికి వెళ్ళాడు. అతని కళ్ళు జిగేలుమన్నాయి. ఆ గది అంతా బంగారపు నగలతో, వజ్ర వైఢూర్యాలతో నిండి ఉంది. అది లెక్కకట్టడానికి వీలు లేనంత సంపద. అనిరుధ్ కి కళ్ళు తిరిగినంత పనయ్యింది. ఆ గది లోనుండి లోపలికి ఇంకొక ద్వారం కనిపించింది. అది తెరవగానే అందులో లెక్కలేనన్ని అరలలో సర్ది పెట్టబడిన అనేక పుస్తకాలు. అనిరుధ్ ఒక పుస్తకం తెరిచి చూశాడు. అందులో ఎన్నో మంచి మంచి కథలున్నాయి. అన్నీ మనుషుల నడవడికను సరియైన మార్గంలో తీసుకు వెళ్ళడానికి ఉపయోగించేవే. అలాగే చాలా సేపు అందులోని చాలా పుస్తకాలు చూశాడు. అన్నీ కూడా ఆ విధంగానే అందరికీ ఉపయోగపడేలా ఉన్నాయి. ప్రతీ పుస్తకమూ కాగితాలూ, అట్టలూ కాకుండా ఒక విధమైన శాస్త్రీయ పద్ధతి లో ఎన్నాళ్ళైనా పాడైపోని విధంగా తయారు చేయబడి ఉన్నాయి. అన్ని వందల ఏళ్ల క్రితం వారికి తెలిసిన శాస్త్రీయ పద్ధతులు చూసి అనిరుధ్ కి చాలా ఆశ్చర్యం వేసింది. ఆ పుస్తకాలలో వ్రాయబడినవన్నీ అచ్చు వేసినవి కాదు. అలాగని తాళపత్రాలలా రాసినవి కాదు. అదొక రకం శాశ్వతమైన సిరా లాంటి దానితో రాయబడ్డాయి. అనిరుధ్ వాటిని చూసి దిగ్భ్రమ చెందాడు. వెంటనే వచ్చిన దారినే ఊళ్ళోకి పరుగు పరుగున వెళ్ళి మొదట వాళ్ళ నాన్న గారికీ, ఆయన ద్వారా గ్రామాధికారికీ తను కనిపెట్టిన వింతలూ, విశేషాలూ తెలియచేశాడు.

★★★

ఈ విషయాలన్నీ గ్రామాధికారి ప్రభుత్వ అధికారులందరికీ తెలియ జేశారు. ప్రభుత్వం వారు అనిరుధ్ ను అనేక రకాలుగా ప్రశంసించారు. దొరికిన సంపద ప్రజల సంక్షేమానికి ఖర్చు పెట్టే విధంగా ప్రభుత్వ ఖజానాకు బదిలీ చేయబడింది. ఇక ఆ నిధితో పాటు ప్రక్క గదిలోనే దొరికిన పుస్తకాలతో అదే గ్రామంలో ఒక కొత్త భవనం నిర్మించి అందులో ఒక గ్రంథాలయాన్ని ఏర్పాటు చేశారు. అది రెండు తెలుగు రాష్ట్రాల లోనే అతి పెద్ద గ్రంథాలయంగా రూపు దిద్దుకుంది.

గ్రంథాలయ భవనం తయారైన తరువాత సాక్షాత్తు రాష్ట్ర ముఖ్యమంత్రి వచ్చి ప్రారంభోత్సవం చేసి అనిరుధ్ కు ఘనంగా సన్మానం చేసి అతని పోస్టు గ్రాడ్యుయేట్ చదువు వరకు ప్రభుత్వం తరపున పూర్తిగా ఖర్చులు భరించేటట్టుగా జీ.ఓ. ను పాస్ చేసి, వేదిక మీదే ముఖ్యమంత్రి సంతకంతో అనిరుధ్ కి బహుమతిగా అందజేశారు. అనిరుధ్ మెడలో ముఖ్యమంత్రి స్వయంగా బంగారు మెడల్ ను అలంకరించారు. సభ అంతా హర్షధ్వానాలతో, కరతాళ ధ్వనులతో నిండి పోయింది.

@@@---@@@

## అక్బర్-బీర్బల్ కథలు



# పరీక్ష

ఒక సారి బీర్బల్కి బాగా జ్వరమొచ్చి కొన్ని రోజులు రాజసభకు వెళ్ళలేదు. అక్బర్కి బీర్బల్ అంటే చాలా ఇష్టం. ఇన్ని రోజులు బీర్బల్ కనిపించకపోతే ఆత్రుతతో బీర్బల్ని చూడడానికి అతని ఇంటికి వెళ్ళారు.

బీర్బల్ జ్వరం వల్ల శించి, చిక్కి శైల్యం అయ్యి ఉన్నాడు.

అక్బర్కి అతని అవగాహనా శక్తులు తగ్గాయేమో అని సందేహమొచ్చింది. అందుకే బీర్బల్ మంచినీళ్ళ కోసం పక్క గదిలోకి వెళ్ళినప్పుడు అక్బర్ అతని చేతి రూమాలు తీసి ఒక మంచం కోడు కింద పెట్టాడు.

తిరిగి వచ్చి బీర్బల్ మంచం మీద పడుక్కుంటే యేదో తేడాగా ఉన్నట్టు అనిపించింది.

అక్బర్ యేమి యెరగనట్టు బీర్బల్తో కబుర్లు చెబుతూ కూర్చున్నారు. కాని బీర్బల్ మట్టుకు ధ్యాసగా వినలేకపోయాడు.

కొంతా సేపు ఇలా సాగాక, అక్బర్ బీర్బల్ పరధ్యానానికి కారణం యేమిటని అడిగాడు.

"ఈ గదిలో యేదో మారినట్టుంది," అని బీర్బల్ జవాబు చెప్పాడు.

"మారిందా? యేమిటి మారిందంటావు?" అని అక్బర్ అన్నారు.

"ఈ మంచం ఒక మూల యెత్తుగా వున్నట్టుంది," అని అన్నాడు.

"జ్వరమొచ్చి నప్పుడు అలా అనిపిస్తుంది," అని అక్బర్ జాలి మొహం పెట్టి అన్నారు.

"మహారాజా! నా శరీరానికి జ్వరమొచ్చింది కాని నా మెదడుకు రాలేదు!" అని బీర్బల్ నవ్వుతూ అక్బర్తో అన్నాడు.

అక్బర్ కూడా నవ్వి అతను బీర్బల్కి పెట్టిన పరీక్ష గు గురించి చెప్పారు ఐ.ఎన్.ఎస్.కుర్సురా (ఎస్.20)

# విహారి



## కుర్సురా సబ్మెరైన్ ప్రదర్శనశాల

అనేది ఇండియన్ భారత నావికా దళానికి చెందిన కల్వరి తరగతి (ఫాక్స్‌ట్రాట్ – తరగతి రూపాంతరం) ఇంధన–విద్యుత్ జలాంతర్గామి.అది భారతదేశానికి చెందిన నాల్గవ జలాంతర్గామి.కుర్సురా 1969 డిసెంబరు 18న వాడుకలోకి ప్రారంభించబడి, 31 సంవత్సరాల సేవచేసిన తర్వాత 2001 ఫిబ్రవరి 27న ఉపసంహరించబడింది.అది 1971 ఇండో–పాకిస్తానీ యుద్ధంలో పాల్గొంది. అక్కడ అది పెట్రోల్ మిషన్లలో కీలక పాత్ర పోషించింది. తరువాత కుర్సురా ఇతర దేశాలతో నావికా విన్యాసాలలో పాల్గొంది. ఇతర దేశాలలో అనేక సద్భావన పర్యటనలు చేసింది.

కుర్సురా దాని సేవ నుండి ఉపసంహరించుకున్న తర్వాత, దీనిని 2002న ఆగష్టు 9న అప్పటి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి ఎన్. చంద్రబాబు నాయుడు జాతికి అంకితం చేసాడు. 2002 ఆగష్టు 24 నుండి ప్రజల ప్రవేశం కొరకు మ్యూజియంగా భద్రపరచబడింది.ఇది చివరిగా విశాఖపట్నం రామకృష్ణ బీచ్ వద్దకు ప్రయాణించి, అక్కడ తన స్థిర నివాసం ఏర్పరచుకుంది. కుర్సురా వాస్తవికతను నిలుపుకున్న అతి కొద్ది జలాంతర్గామి మ్యూజియాలలో ఒకటిగా గుర్తింపు పొందింది. విశాఖనగరంలో "తప్పక సందర్శించవలసిన పర్యాటక గమ్యస్థానం"గా గణితికెక్కింది. కుర్సురా ఉపసంహరించబడిన జలాంతర్గామి అయినప్పటికీ, ఇది ఇప్పటికి నౌకాదళం "డ్రెస్సింగ్ షిప్" గౌరవాన్ని అందుకుంటుంది. ఈ గౌరవం సాధారణంగా క్రియాశీల నౌకలకు మాత్రమే ఇవ్వబడుతుంది. డీకమిషన్ తర్వాత, నౌకను విశాఖపట్నంలోని ఆర్‌కె బీచ్‌కు

# విహారి



తరలించి సంగ్రహశాల ఓడగా స్థాపించారు. ఇది దక్షిణాసియాలో మొదటి సబ్‌మెరైన్ మ్యూజియం. ఓడను మ్యూజియంగా మార్చాలనే ఆలోచన అడ్మిరల్ వి పస్రిచాకు అందించబడింది. జలాంతర్గామిని దాని చివరి స్థానం విశాఖపట్నం తరలించటానికి 18 నెలలు కాలం పట్టింది. తరలించటానికి ₹ 55 మిలియన్లు ఖర్చు అయింది.దానిని 2002 ఆగష్టు 9న అప్పటి చంద్రబాబు నాయుడు ప్రభుత్వం, మ్యూజియంగా మార్చింది. కుర్సురా 2002 ఆగష్టు 24 నుండి ప్రజల సందర్శనకు వాడుకలోకి తీసుకురాబడింది. కుర్సురా సంగ్రహశాల నిర్వహణకు ఆరుగురు రిటైర్డ్ నావికా సిబ్బంది మార్గదర్శకులుగా , మరొకరు ప్రదర్శన వ్యవహారాలు నిర్వహించే వ్యక్తిగా వ్యవహరిస్తున్నారు. ప్రతి సంవత్సరం మ్యూజియం ద్వారా ₹ 10 మిలియన్లు ఆదాయం, జలాంతర్గామి నిర్వహణ కోసం ₹ 8 మిలియన్లు ఖర్చు అవుతుంది. మ్యూజియం ఆపరేషన్ మొదటి నాలుగు నెలల్లో, దాదాపు 93,000 మంది దీనిని సందర్శించారు. రోజువారీ సందర్శకులు సాధారణంగా 500, 600 మధ్య ఉంటారు. పర్యాటక సీజన్‌లో 1,500 వరకు చేరుకుంటారు.

★★★

# తెనాలిరామకృష్ణ కథలు



## దురాశ దుఃఖానికి చేటు

వింధ్యారణ్యం అనే ప్రాంతంలో భైరవుడు అనే పేరుగల వేటగాడు ఉండేవాడు. రోజూ అడవికి వెళ్ళి, రకరకాల ఆహార పదార్థాలను సేకరించి, వాటితో తన కుటుంబాన్ని పోషించేవాడు. అడవిలో దొరికే ఆకులు, దుంపలు, కాయలు, పండ్లు, తేనె, వెదురు బియ్యం లాంటి వాటన్నింటి కంటే భైరవుడికి... కుందేలు, జింక, అడవిపంది వంటి జంతువుల మాంసమంటే భలే ఇష్టం.

ఒకరోజు ఒక బలసిన జింకను వేటాడి చంపిన భైరవుడు, ఇంటిల్లిపాదీ ఆనందంగా విందు చేసుకోవచ్చనే సంతోషంలో దాన్ని భుజంపైన వేసుకొని తన ఇంటి దారి పట్టాడు. అయితే ఆ అడవి మార్గంలో అతనికి అనుకోకుండా బాగా మదించి, కోరలు ఉన్న అడవి పంది ఒకటి కనిపించింది.

భైరవుడు తన భుజం మీది జింక శవాన్ని నేలపైకి దించి, తన విల్లమ్ములు తీసుకుని పదునైన బాణంతో ఆ అడవి పంది రొమ్మును గాయపరిచాడు. అసలే కోపం, మొండితనం ఎక్కువగా ఉండే అడవిపంది గాయాన్ని లెక్కచేయకుండా వేగంగా పరుగెత్తుకొచ్చి భైరవుడి పొట్టను కోరలతో చీల్చి చెండాడి, చంపివేసింది. తర్వాత గాయం బాధ ఎక్కువై అది కూడా చచ్చిపోయింది. భైరవుడు, అడవిపందిల తొక్కిసలాటలో అటుగా వచ్చిన పాము కూడా చనిపోయింది


ఇంతలో క్షుద్రబుద్ధి అనే నక్క ఆహారం వెదకుతూ అటుకేసి వచ్చింది. చచ్చిపడి ఉన్న వేటగాడు, జింక, పంది, పాము దానికి కన్నుల విందుగా కనిపించాయి. నక్కలు స్వయంగా వేటాడలేవు కాబట్టి... పులి, సింహం లాంటి జంతువులు చంపి తిని వదలిన అవశేషాలను, జీవుల శవాలను తిని తృప్తి పడతాయి. అందుకే ఒకేసారి నాలుగూ చనిపోయి కనిపించే సరికి క్షుద్రబుద్ధి ఎగిరి గంతులు వేసింది.

దగ్గరికెళ్లిన నక్క ఇలా ఆలోచించింది "ఈ మనిషి శవం ఒక మాసం పాటు తినొచ్చు. జింక, పంది శవాలను రెండు నెలల పాటు భోంచేయవచ్చు. ఈ పాము తలను తీసేసి ఒక రోజంతా కడుపునింపుకోవచ్చు. అంటే మూడు నెలల ఒక్క రోజు పాటు ఆహారం గురించి వెదికే

# తెనాలిరామకృష్ణ కథలు

పనే లేదన్నమాట. మరి ఈ పూట మాటేమిటి? ఆ! ఈ వేటగాని ధనుస్సుకు కట్టివున్న కమ్మని వాసన వేస్తున్న, నరాలతో చేసిన అల్లెత్రాటిని తింటే సరిపోతుంది.” అనుకుంది. అనుకున్నదే తడవుగా నక్క వింటిని సమీపించి, లాగి బిగించి ఉన్న దాని నరాలతో చేసిన అల్లెత్రాడును కొరికింది. అంతే...! పదునైన “వింటి కోపు” దాని శరీరంలో గుచ్చుకుంది. బాధతో విలవిలలాడుతూ... తన దురాశకు చింతిస్తూ నక్క ప్రాణాలు విడిచింది. ఇప్పుడక్కడ నక్కతో కలిపి ఐదు శవాలు పడి ఉన్నాయి.

భైరవుడు ఒక జింక చాలదని అడవిపందిని వేటాడబోయి చనిపోయాడు. నక్క ఎలాంటి కష్టం లేకుండా మూడు నెలల పాటు తిండి దొరికించుకుని కూడా, పిసినారి తనంతో వింటినారిని కొరికి, తానూ శవంగా మారింది. దీన్నిబట్టి మీకెమర్థమయ్యింది పిల్లలూ...! దురాశ దుఃఖానికి చేటు. మానవుడు ఆశాజీవే కానీ అత్యాశ పనికిరాదు.



★★★★★★

## ఆర్థిక శాస్త్రం



# పిల్లలకు డబ్బు విలువ నేర్పు దాం

### ముడి పదార్థం అంటే ఏమిటి ?

కుర్చీని తయారుచేసే పని పేరు ఏమిటి? చొక్కాని తయారు చేసే పనులైతే, కత్తిరింపూ, కుట్టూ, కదా? అలాగే, చెక్కతో వస్తువుల్ని తయారు చేసే పనికి కూడా ఒక పేరు వుంది. అది, 'వడ్రంగం.'

శివయ్య అనే ఆయన, చెక్క ముక్కల్ని చేతుల్లోకి తీసుకుని, బోలెడు పనిముట్లని ఉప యో గిస్తూ పని చేస్తే, కుర్చీ తయారైందను కుందాం. ఇంతకు ముందు చొక్కా విషయంలో, ఒక ప్రశ్న వేసుకున్నాము, –నూది చొక్కాని పార్వతి కుట్టిందా కుట్టిందా – అని. అలాగే ఇప్పుడు కుర్చీ విషయంలో కూడా అలాంటి ప్రశ్న వేసు కుని జవాబు చెప్పుకోవాలి. కుర్చీని శివయ్య చేశాడా : రంపం, సుత్తీ చేశాయా? లేక పోతే, ఆ పనిముట్లూ శివయ్యా కలిసి ఆ పనులన్నీ చేసినట్టా? కుర్చీ పనులన్నీ శివయ్యే చేశాడు. పనిముట్లు, శివయ్య కదిపినట్టు కదులుతాయి గానీ, అవి స్వయంగా ఏమీ చెయ్యవు. కుర్చీని చేసింది | శివయ్యే. రంపమూ కాదు, సుత్తీ కాదు. సరే, ఇప్పుడు ఇంకో సంగతి. శివయ్య

చేసిన కుర్చీకి ప్రధానమైన ముడి పదార్థం 'చెక్క' కదా? మరి, ఆ చెక్క ఎలా తయా రైంది? దాన్ని ఎవరు చేశారు? దాన్ని ఏ పదార్థంతో చేశారు? ఆ చెక్కకి, ముడి పదార్థం ఏమిటి? 'చెక్క' ఎలా వస్తుందో మీకు తెలుసా, లేదా? ఏదైనా చెట్టుని నరికితే, చెక్క ముక్కలు వస్తాయి. అయితే, ఆ చెక్క ముక్కలకు ముడి పదార్థం, ఆ చెట్టు అవుతుందా? అలా అవుతుందో లేదో తెలియాలంటే, ఆ చెట్టు ఎలా పెరిగిందో, దాన్ని ఎవరైనా పెంచారో లేదో తెలి యాలి. అంటే, ఆ చెట్టు, మనుషులతో సంబంధం లేకుండా దానికదే అడవిలో పెరిగిన చెట్టా? లేకపోతే, మనుషులే బోలెడు పనులు చేసి పెంచిన చెట్టా? ఆ సంగతి మొదట తెలియాలి. దాన్నిబట్టే ముడి పదార్థం సంగతి తెలుస్తుంది.– (ఇంకా ఉంది ) అడవిలో, దానీ కదే పెరిగిన చెట్టు అయితే, అది ముడి పదార్థంగా లెక్కకు రాదు. ఆ చెట్టు, ప్రకృతి సహజ పదార్థం. 'ముడీ పదార్థం" అంటే, అది, మనుషులు చేసిన పనుల వల్ల తయారైనదై వుండాలి.

అడవి చెట్టు మనుషులు చేసేది కాదు. అది, ప్రకృతి సహజంగా, భూమిలో పడి వున్న విత్త నాల వల్ల, దానికై అదే మొలకెత్తి పెరుగుతుంది. అలాంటి ఒక చెట్టుని, వెంకన్న అనే మనిషి, చెక్క ముక్కలుగా చేశాడంటే, ఆ పనులు, ప్రకృతి సహజ పదార్థం మీద చేశాడని అర్థమే గానీ, ముడి పదార్థం మీద చేశాడనీ కాదు.

# ఆర్థిక శాస్త్రం




కానీ, తోటలో చెట్టుని చూడండి! ఆ చెట్టుని పెంచాలంటే, మనుషులు బోలెడు పనులు చెయ్యాలి. నాగళ్ళూ, పారలూ, గునపాలూ ఉపయోగిస్తూ మొదట భూమిని గుల్లగా చెయ్యాలి. తర్వాత విత్త నాలు పాతి, అప్పుడప్పుడూ నీళ్ళు పోస్తూ, కలుపు మొక్కల్ని తీసివేస్తూ, ఎరువులు జిమ్ముతూ, పురుగుల్నీ పుట్రల్నీ ఏరేస్తూ, అలా కొన్ని సంవత్సరాల పాటు ఎన్నో పనులు చేస్తేనే, తోటలో చెట్లు పెరుగుతాయి. అలా, మనుషులు పెంచిన చెట్టుని చెక్క ముక్కలుగా చేస్తే, ఆ చెక్క ముక్క లకు ఆ చెట్టు, ముడి పదార్థమే. ఎందు కంటే, ఆ చెట్టు, మనుషులు ఎన్నో పనులు చేసి పెంచినదే గానీ, సహజ పదార్థం కాదు కాబట్టి.

చెక్క ముక్కల్ని కొట్టే పనులు, అడవి చెట్టు మీద జరిగితే, ఆ చెట్టుని ముడి పదార్థం అనకూడదు. అది ప్రకృతి సహజ పదార్థం. ఆ పనులు, తోటలో చెట్టు మీద జరిగితే, ఆ చెట్టుని ముడి పదార్థం అన వచ్చు. కుర్చీకి ముడి పదార్థం– చెక్క ముక్కలు కదా? ఆ చెక్క ముక్కలకు ఆధారం, 'తోట చెట్టు' అనే ముడి పదార్థమూ కావచ్చు. లేదా, 'అడవి చెట్టు' అనే సహజ పదా ర్థమూ కావచ్చు. ఆధారం లేకుండా చెక్కలు రావు. ఏదో ఒక చెట్టుని నరికితేనే చెక్కలు వస్తాయి.

అడవిలో చెట్టుని చూద్దాం. అది ఎలా వచ్చింది? – అది భూమిలో పెరిగింది.


ఆ 'భూమి' ఏమిటి? అది, ముడి పదా ర్థమా? అది మనుషులు తయారు చేసినదై వుండా లన్న మాట మర్చిపోకూడదు. అడవిని ఏ మనుషులైనా తయారు చేశారా? ఆ భూమిని ఎవరైనా తయారు చేశారా? ఎవ్వరూ చెయ్యలేదు. కాబట్టి, ఆ భూమి, దాని మీద పెరిగిన ఏ చెట్టుకీ ముడి పదార్థం అవదు. ఆ చెట్లూ, ఆ భూమీ, అక్కడ కొండలూ కోనలూ వుంటే అవి అన్నీ, సహజ పదార్థాలే. వాటిని ఎవ్వరూ చెయ్యలేదు. కాదు. ముడి పదార్థం అంటే, తోటలో చెట్టుని చూద్దాం. ఈ చెట్టుని, మనుషులు పెంచారు కదా? మనుషులు ఆ పని, భూమి మీదే చేశారు కదా? ఆ చెట్టుకి ఆ భూమి, ముడి పదార్థమా? కాదు. ఇక్కడ కూడా భూమి ముడి పదార్థం అవదు. మనుషులు ఆ భూమిని మొదట గుల్లగా దున్నాలంటే, ఆ దున్నే పని చెయ్యక ముందే భూమి వుంది. దాన్ని ఎవరూ చెయ్యలేదు. భూమి మీద దున్నే పని జరిగిందంటే, అది మొక్కల్ని పెంచ డానికి జరిగిన పనే గానీ, భూమిని తయారు చెయ్యడానికి జరిగిన పని కాదు.

అడవిలో భూమి లాగే, తోటలో భూమి కూడా, ప్రకృతి సహజ పదార్థమే. భూమి ఏ సందర్భంలోనూ ముడి పదార్థం అవదు. ఎందుకంటే, బట్టే చొక్కాగా మారినట్టూ, చెక్కే కుర్చీగా మారినట్టూ, భూమే చెట్టుగా మారదు. భూమి ఎప్పుడూ ముడి పదార్థం అవదు.

అయితే, చెట్టుకి ముడి పదార్థం ఏది? విత్తనాలే ముడి పదార్థమా? ఆలో చించండి! –

రామలక్ష్మి గారి "పిల్లలకు ఆర్థిక శాస్త్రం నుండి ....

# రోబో ఆత్మహత్య



సాధారణంగా రోబోలకు ఎలాంటి ఎమోషన్స్, ఫీలింగ్స్ ఉండవు. మనుషులు చేసే పనిని.. మనుషుల కంటే వేగంగా చేస్తాయి. అయితే కొన్నిసార్లు టెక్నికల్ సమస్యల కారణంగా రోబోలతో రకరకాల సమస్యలు వచ్చిపడుతూ ఉంటాయి. కానీ చరిత్రలోనే తొలిసారి ఓ రోబో సూసైడ్ చేసుకుంది అనే వార్త ప్రస్తుతం ప్రపంచ దేశాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఇంతకీ ఏం జరిగిందంటే? రోబో అనేది మనిషిలాగా ఉన్న మెషీన్. ఈ విషయం అందరికీ తెలిసిందే. రోబోలను మరింత ఆధునికరించి.. మరిన్ని సేవలకు విస్తరింపజేయాలని ఎప్పటినుంచో ఇంజనీర్లు రకరకాల ప్రయత్నాలు చేస్తూనే ఉన్నారు. అయితే తాజాగా ఓ రోబో ఆత్మహత్యకు పాల్పడటం పెను సంచలనంగా మారింది. పని ఒత్తిడి తట్టుకోలేక ఆ రోబో మెట్లపై నుంచి దూకి ప్రాణాలు తీసుకున్నట్లు తాజాగా ఓ సంస్థ వెల్లడించింది. ఈ ఘటన ప్రస్తుతం ప్రపంచ దేశాల్లో చర్చకు దారితీస్తోంది. దక్షిణ కొరియాలో జరిగిన ఈ రోబో ఆత్మహత్య ఘటన.. ప్రపంచంలో మొట్టమొదటిది కావడం గమనార్హం.

దక్షిణ కొరియాలోని గూమి సిటీ కౌన్సిల్‌లో ఈ సంఘటన చోటు చేసుకుంది. జూన్ 26 వ తేదీన అడ్మినిస్ట్రేటివ్‌గా పనిచేస్తున్న సైబోర్గ్ అనే రోబో ఆత్మహత్య చేసుకుందని.. అధికారులు ప్రకటించారు. అడ్మినిస్ట్రేటివ్‌గా పని చేస్తున్న ఆ సైబోర్గ్ రోబో పని ఒత్తిడి తట్టుకోలేక.. మెట్లపై నుంచి దూకి సూసైడ్ చేసుకుందని పేర్కొన్నారు. అయితే ఆత్మహత్యకు ముందు ఆ సైబోర్గ్ రోబో వింత వింతగా ప్రవర్తించినట్లు ప్రత్యక్ష సాక్షులు వెల్లడించారు. ఆరున్నర అడుగుల ఎత్తు ఉన్న ఆ మెట్లపై నుంచి దూకేముందు.. ఆ రోబో కొద్దిసేపు గుండ్రంగా తిరిగిందని.. గందరగోళంగా కనిపించిందని పేర్కొన్నారు. అమెరికాలోని కాలిఫోర్నియాకు చెందిన బేర్ రోబోటిక్స్ అనే సంస్థ ఈ సైబోర్గ్ రోబోను తయారు చేసింది. ఈ రోబోను దక్షిణ కొరియాలోని గూమి సిటీ కౌన్సిల్ అధికారులు.. 2023 ఆగస్టులో ఈ రోబోను రిక్రూట్ చేసుకున్నారు. అంతకుముందు రెస్టారెంట్లలో కస్టమర్లకు ఫుడ్ అందించేందుకు.. బేర్ రోబోటిక్స్ అనే సంస్థ రోబోలను తయారుచేసింది. అయితే తొలిసారి సిటీ కౌన్సిల్ ఆఫీసర్‌గా ఈ కంపెనీ తయారు చేసిన రోబోని గూమి సిటీ కౌన్సిల్ అధికారులు ఎంపిక చేశారు. ఆ రోబోను పనిలో పెట్టుకున్న కొన్ని నెలలకు ఇలాంటి సంఘటన చోటు చేసుకోవడం గమనార్హం. అయితే సైబోర్గ్ రోబో ఎందుకు ఆత్మహత్య చేసుకుంది అని అధికారులు ఆరా తీయగా.. అసలు విషయం బయటకు వచ్చింది. ఆ సైబోర్గ్ రోబో డిప్రెషన్‌లోకి వెళ్లినట్లు గుర్తించారు. ఇక ఆత్మహత్యకు పాల్పడిన ఆ రోబో ముక్కల్ని సేకరించిన అధికారులు.. మరిన్ని పరీక్షల కోసం టెక్నికల్ ల్యాబ్‌కు పంపించారు. ఆ రోబో ఎంతో పని చేసేదని.. డాక్యుమెంట్ డెలివరీలతో పాటు గూమి సిటీ గురించి ప్రచారం కూడా చేసేదని అధికారులు వెల్లడించారు. ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు ఎలాంటి విరామం లేకుండా నాన్‌స్టాప్‌గా పని చేసేదని తెలిపారు.

# కథ



# నక్షత్రాల రాణి.

అనగనగా అవంతిపురం లో రాకుమారి తార అనే చిన్నపిల్ల ఉండేది. తార కి ఆకాశం అంటే ఎంతో ఇష్టం. రోజు చంద్రుడు తార తో మాట్లాడడానికి వచ్చేవాడు. ప్రతి రోజు రాత్రి ఆకాశాన్ని చూస్తూ చంద్రుడితో మాట్లాడేది తార. . అలా ఒకరోజు చంద్రుడితో మాట్లాడాలని అంతపురం పైకి వెళ్ళింది తార.. కానీ ఆ రోజు చంద్రుడు రాలేదు.. తార చంద్రుడు వస్తాడేమో అని ఎదురు చూస్తూ ఉంది.. కానీ ఎంత సేపైనా చంద్రుడు రాలేదు.. తార చంద్రుడు రాలేదని చాల భాధ పడుతూ ఏడుస్తుంది.. అప్పుడు ఆకాశంలో నుండి ఒక చుక్క జారి తార చేతిలో పడింది.. అ చుక్క చిట్టి తల్లి ఎందుకు ఏడుస్తున్నావ్ ?. అని తార ని అడిగింది. నా మిత్రుడు చంద్రుడు ఇవ్వాళ నన్ను చూడడానికి రాలేదు అందుకే నాకు భాదగా ఉంది అంది తార.. ఓహో అందుకు ఏడుస్తున్నావా?. ఇవ్వాళా అమావాస్య చంద్రుడు రాడు అంది నక్షత్రం.. అవునా అని ఏడుస్తూ అంది తార..

తార ఏడుస్తుంటే నక్షత్రానికి భాధగా అనిపించింది. అప్పుడు తనతో పాటు ఉన్న నక్షత్రాలని కిందికి పిలిచింది. అన్ని నక్షత్రాలు తార పైన వాలిపోయాయి. అ నక్షత్రాల వెలుగుతో తార వెలిగిపోతుంది. నక్షత్రాలు తార తో తార తార మనం చంద్రుడి ఇంటికి వెల్దామా?.. నిన్ను మేము తీసుకువెళ్తాం వస్తావా? అని అడిగాయి .. తార తన కళ్ళని తుడుచుకొని హ వస్తాను పదండి అంది.

నక్షత్రాలు అన్ని తార కి ఎగిరే శక్తి ఇచ్చాయి. తార ఒక్కసారిగా గాల్లోకి ఎగిరింది. అలా గాల్లోకి ఎగిరిన తార కి చాల భయంగా అనిపించింది. దాంతో మళ్ళి కిందికి వచ్చి నాకు పైకి ఎగిరితే భయమేస్తుంది నేను రాను. మీరు ఆకాశం పైకి వెళ్ళండి అంది తార.

అప్పుడు నక్షత్రాలు "భయపడకు తార మేమంతా ఉన్నాం కదా"'!. నీకు ఏమి కాదు అన్నాయి. ఏమో నాకు భయంగా ఉంది నేను రాలేను అంది తార నిరాశగా. తార భయాన్ని దాటితేనే చంద్రుడి దగ్గరకు వెళ్ళగలం. భయాన్ని వదులు పద పైకి ఎగురుదాం అన్నాయి నక్షత్రాలు. తార మళ్ళి పైకి ఎగిరింది. ఈసారి మొదట్లో భయపడిన తరువాత చల్లని గాలి తనకు తగలడంతో తార కి ఆనందంగా అనిపించింది. పైనుండి కిందికి చూస్తూ తార హే! హే ! కేరింతలు కొట్టింది. తన రాజ్యం మొత్తం దీపాలతో ఎంతో అందంగా ఉంది. అ వెలుగు చూసి తార చాల సంతోషపడింది..

అలా పైకి ఎగురుతూ చంద్రుడి వైపు వెళుతున్న తార వెనుక నక్షత్రాలు అన్ని మెరుస్తున్నాయి. అప్పుడు తార ని చూసి ఒక పెద్ద గుడ్లగుబా తార వైపు వచ్చింది. అది తార ని ఎవరు నువ్వు?. ఎటు వెళ్తున్నావ్ అని అడిగింది .. అప్పుడు తార నేను అవంతి పురం రాజ్యం యువ రాణి ని. నా

# కథ



మిత్రుడు చంద్రుడి ఇంటికి వెళ్తున్నాను అంది తార. అప్పుడు గుడ్ల గుబా "చంద్రుడి ఇల్లు చాల దూరం నువ్వు వెళ్ళలేవు.. నువ్వు మా ఇంటికి రా .. మా ఇల్లు దగ్గరే" అని అంది. అలాగే అని తార గుడ్ల గూబ ని నమ్మి, గుడ్ల గూబ తో కలిసి వెళుతుంది.. తార వెనుకే నక్షత్రాలు కూడా వెళ్తున్నాయి.. తార, గుడ్ల గూబ ఇల్లు చేరుకుంది.

గుడ్ల గూబ గట్టిగ నవ్వుతు తార నేను నిన్ను ఎత్తుకోచ్చాను.. నిన్ను నేను ఇప్పుడు తినబోతున్నాను అంది. తార చాల బయపడిపోయింది.. వద్దు నన్ను ఎం చేయ్యోదు.. అంటూ గుడ్ల గూబ తో అంది. గుడ్ల గూబ నవ్వుతు తార దగ్గరికి వస్తుంది. ఇంతలో నక్షత్రాలు అన్ని వెనుక నుండి ముందుకు వచ్చి ఒక్కసారిగా గట్టిగ వెలిగాయి.. గుడ్లగూబ కి అ వెలుగు వల్ల ఎం కనిపించలేదు?. గుడ్ల గూబ కి వెలుగు ఉంటె ఎం కనిపించదు.. చీకటిలో మాత్రమే అవి తిరుగుతాయి. నాకు ఎం కనిపించట్లేదు తార నను కాపాడు.. నన్ను కాపాడు. అని గట్టిగ అరిచింది గుడ్లగూబ. అప్పుడు నక్షత్రాలు మళ్ళీ తార వెనుకకి వచ్చాయి.. గుడ్ల గూబ తాను చేసిన తప్పు ఒప్పుకుంది.. నన్ను క్షమించు తార అని అడిగింది. తార గుడ్ల గూబ ని క్షమించింది. గుడ్ల గూబ తార మంచి స్నేహితులు అయ్యారు .

తార మళ్ళీ ఆకాశం లోకి ఎగిరి చంద్రుడి వైపు వెళ్తుంది.. కొద్ది దూరం తరువాత తార అలసిపోయింది.. తార కి దాహం గ ఉంది. నక్షత్రాలు ఇక్కడ నిరు ఎక్కడ దొరుకుతుంది అని తార నక్షత్రాలను అడిగింది.. అప్పుడు నక్షత్రాలు ఇక్కడ నిరు దొరకదు తార అన్నాయి.. అయ్యో ఇప్పుడెలా?.. నాకు చాల దాహంగా ఉంది అంది తార.. అప్పుడు ఒక పెద్ద మేఘం తార దగ్గరికి వచ్చింది..

బుజ్జితల్లి నువ్వు ఎవరు?.. ఎటు వెళుతున్నావు? అనిమేఘం తార ని అడిగింది. నా పేరు తార. నేను చంద్రుడి ఇంటికి వెళుతున్నాను.. నాకు చాల దాహంగా ఉంది. మీ దగ్గర నీరు ఉందా? అని అడిగింది. అప్పుడు మేఘం హా నా దగ్గర చాలా నీరు ఉంది ఇదిగో తీసుకో అని కొంచెం నీరుని తార కి ఇచ్చింది. తార ఆ నీటిని తాగింది. అవి ఎంతో రుచిగా, చల్లగా ఉన్నాయి.. నీరు చాలా బాగుంది ధన్యవాదాలు నేస్తం! అని మేఘం తో అంది తార.. అప్పుడు మేఘం, తార నువ్వు నా పైన కూర్చో నేను చంద్రుడి ఇంటికి నిన్ను తీసుకువెళ్తాను అంది. తార మేఘం పైన ఎక్కి కూర్చుంది నక్షత్రాలు తార వెనుకే వస్తున్నాయి.. కొంత దూరం వెళ్ళాక తార కి గురక పెట్టి నిద్ర పోతున్న సూర్యుడు కనిపించాడు. సూర్యుడి దగ్గరికి వెళ్ళగానే తార కి చాల ఉక్కపోసింది. అలా సూర్యుడిని దాటి వెళ్ళాక తార కి పెద్ద చెట్టు కనిపించింది. అ పెద్ద చెట్టు కింద ఒక పెద్దావిడ వేడి వేడి అట్లు వేస్తూ ఉంది..

తార అ పెద్దావిడ ని చూసి ఎవరు మీరు ?. అని అడిగింది. తార! వచ్చేసావా నా పేరు పెదరాసి పెదమ్మ అంది అ పెద్దావిడ.. హా నా పేరు మీకు ఎలా తెలుసు అని ఆశ్చర్యంగా అడిగింది తార!. నాకు అన్ని తెలిసిపోతాయి నీలాగే ఇక్కడికి చాల మంది చిన్నపిల్లలు వస్తారు వాళ్ళందరికీ మంచి మంచి కథలు చెపుతూ వారిని పడుకోబెడతాను.. అవునా అని అంది తార.. నాకు చాల ఆకలిగా ఉంది పెదమ్మ తినడానికి ఏమైనా దొరుకుతాయ? అని అడిగింది తార!. ఇదిగో ఈ అట్లు నీకోసమే తార..! రా తిను అంది.. తార నవ్వుతు పెదమ్మ ఒడిలో కూర్చుంది.. వేడి వేడి అట్లను తారకు ఉదుతూ తినిపించింది..

అలా అట్లు తిన్నతరువాత తార నీకు ఒక మంచి మిత్రుడిని పరిచయం చేస్తాను. ఇదిగో ఇదే చెవుల కుందేలు అంటూ కుందేలు ని చూపించింది పెదమ్మ. అ కుందేలు తార దగ్గరికి పరిగెత్తుకుంటూ వచ్చి తార ముందు నిల్చుంది .. తార కుందేలు ని పట్టుకుని కేరింతలు కొడుతూ ఆడుకుంది.. అలా కొద్ది సేపైనా తరువాత చంద్రుడి ఇల్లు చేరుకుంది. తార నువ్వు నాకోసం ఇంత దూరం వచ్చావ..! అని చంద్రుడు తార తో అన్నాడు.. అవును నన్ను నక్షత్రాలు ఇక్కడిదాక తీసుకు వచ్చాయి.. దారి మధ్యలో ఈ మేఘం నన్ను ఇక్కడి దాక మోసుకు వచ్చింది.. వచ్చేటప్పుడు సూర్యుడు .. పేదరాసి పెదమ్మ ఇలా అందరితో మాట్లాడి వచ్చాను..

ని ఇల్లు చాల అందంగా ఉంది చందమామ అంది తార.. అవునా ఇంత దూరం నాకోసం వచ్చినందుకు ధన్యవాదాలు నేస్తం.. నువ్వు చాల ధైర్యవంతురాలివి అని తార ని మెచ్చుకున్నాడు.. అది చూసి నక్షత్రాలు, మేఘం, పెదమ్మ , చప్పట్లు కొట్టారు.. కుందేలు ఎగిరి గంతేసింది.. తార ఇప్పుడు చాల రాత్రి అవుతుంది నువ్వు పడుకోవాలి.. ఇంకా పడుకో నేను నిన్ను మీ అంతపురం లో విడిచిపెడతాను.. అని తార తో అన్నాడు చంద్రుడు.. తార మేఘం పైన పడుకుంది. చంద్రుడు, నక్షత్రాలు జో జో అంటూ తార ని పడుకోబెడుతున్నాయి.. అలా

నక్షత్రాలు, చంద్రుడు తార ని చంద్ర లోకం నుండి అవంతి పురం వరకు తీసుకెళ్ళి పడుకోబెట్టాయి. తార అందంగా పడుకుంది.. కళ్ళు మూసుకొని హాయి గా పడుకుంది.. చల్లటి గాలి తార జుట్టు కి తగులుతుంది. చంద్రుడు నక్షత్రాలు తార ని చూస్తూ పడుకున్నాయి.. పిల్లలు మీరు కూడా ఇకా పడుకోండి. అప్పుడే నక్షత్రాలు చంద్రుడు మీకోసం వస్తారు.

**-పి.శివ**

## బాల గేయం

తెలుగు బాలలు..! తేనెటీగలు..!!

తేనెటీగలారా..!

ఓ తెలుగు బాలలారా..!!

నిర్భయులారా...

ఓ నిష్కల్మష హృదయులారా...

నింగిలో మెరిసే ఓ నక్షత్రాల్లారా...

నేలపై వికసించే ఓ పుష్పాల్లారా...

బాలలారా..!

ఓ భావిభారత పౌరులారా..!!

మీ అమ్మానాన్నల

ఆశలకు ప్రతిరూపాలూ మీరే...

ఈ మాతృభూమి

భవితకు ఆరని దీపాలూ మీరే...

బాలలారా..!

ఓ భావిభారత పౌరులారా..!!

మీ తల్లిదండ్రుల

కలలు పండితే...బ్రతుకు పన్నీరే...

కన్న ఆ కలలన్నీ కన్నీటి

అలలైతే... కంటినిండా కన్నీరే...

బాలలారా..!

ఓ భావిభారత పౌరులారా..!!

మీరు దారి తప్పితే

అమ్మానాన్నలకు

అమృతం బదులు

హాలాహలం పంచితే

నాడు మీరు కలుపు మొక్కలే...

బాలలారా..!

ఓ భావిభారత పౌరులారా..!!

రేపు మీరు పెరిగి పెద్దవారైతే

మీ అమ్మానాన్నలు వృద్ధులైతే

ఆకలెరిగి వేళకింతన్నం పెడితే...

చిరునవ్వుతో ప్రేమతో పలకరిస్తే...

ఆప్యాయతతో ఆలింగనం చేస్తే...

రేపు మీరు ఎదిగే పూల మొక్కలే...

బాలలారా..!

ఓ భావిభారత పౌరులారా..!! రేపు
మీరు పెరిగి పెద్దవారైతే

మీ అమ్మానాన్నలు వృద్ధులైతే

ఆకలెరిగి వేళకింతన్నం పెడితే...

చిరునవ్వుతో ప్రేమతో పలకరిస్తే...

ఆప్యాయతతో ఆలింగనం చేస్తే...

రేపు మీరు ఎదిగే పూల మొక్కలే...

బాలలారా..!

ఓ భావిభారత పౌరులారా..!!

మీరు జ్ఞాన జ్యోతులే...

మీరు రక్షణ కవచాలే...

అందుకే మీరు ఆశాదీపాలై
వెలగండి కానీ,కన్నవారికి
శాపాలుగా మారకండి..
బాలలారా..!

ఓ భావిభారత పౌరులారా..!!

రేపు మీరు తారాజువ్వలై ఎగరాలి

నిప్పు రవ్వలై రగలాలి

రణభేరి మ్రోగిస్తూ రణశూరులై...

అశాంతికి చెక్ పెట్టాలి...

అవినీతిని మట్టు పెట్టాలి...

బాలలారా..!

ఓ భావిభారత పౌరులారా..!!

మీరు అన్యాయాన్ని చీల్చే...
కత్తులే...

మీరు చీకటిని పారద్రోలే...
కొవ్వొత్తులే

# మెదడుకు మేత – 1

## పొడుపు కథలు :


1కడుపులో పిల్లలు, అరుపేమో ఉరుము ,ఎరుపంటే భయం ,ఎవరు ?.

2.ఆకువేసి అన్నం పెడతారు , ఆకు తీసి అన్నం తింటారు ,ఎవరు ?

## కనుక్కోండి చూడడం :

ఎన్ని పాచికలు

ఉన్నాయో చెప్పండి ?



## కొంటె ప్రశ్నలు :

1. భార్య తన భర్తకు వడ్డిస్తోంది. భర్త 'పశువ' అన్నాడు. భార్య నవ్వుతూ 'కోతి' అంది ఏమిటిది?

2. బోడిగుండుకు, మోకాలికి ముడిపెడతారెందుకు?






# మహా భారతం

మహాభారతం ఒక పురాతన భారతీయ ఇతిహాసం, ఇక్కడ ప్రధాన కథ రెండు కుటుంబాల చుట్టూ తిరుగుతుంది – పాండవులు మరియు కౌరవులు – కురుక్షేత్ర యుద్ధంలో, హస్తినాపుర సింహాసనం కోసం యుద్ధం చేస్తారు. ఈ కథనంలో ముడిపడివున్న వ్యక్తులు చనిపోయిన లేదా జీవించే వ్యక్తుల గురించి అనేక చిన్న కథలు మరియు తాత్విక ఉపన్యాసాలు. కృష్ణ–ద్వైపాయన్ వ్యాస, స్వయంగా ఒక ఇతిహాసం, దానితో కూడి ఉంటుంది; సాంప్రదాయం ప్రకారం, అతను పద్యాలను నిర్దేశించాడు మరియు గణేశుడు వాటిని వ్రాసాడు. 100,000 శ్లోకాల వద్ద, ఇది ఇప్పటివరకు వ్రాసిన పొడవైన పురాణ కవిత, ఇది క్రీస్తుపూర్వం 4 వ శతాబ్దంలో లేదా అంతకుముందు కంపోజ్ చేయబడిందని భావిస్తారు. పురాణంలోని భారత ఉపఖండం మరియు పరిసర ప్రాంతాలు సంఘటనల నుండి బయటపడతాయి. ఇది పాము–దేవుడి మనవళ్ళలో ఒకరి కథలో వ్యాసుడి విద్యార్థి చేత మొదటి కథనం. భగవద్గీతతో సహా, మహాభారతం పురాతన భారతీయ, వాస్తవానికి ప్రపంచం, సాహిత్యం యొక్క ముఖ్యమైన గ్రంథాలలో ఒకటి.

హస్తినాపూర్ రాజు శాంతనుడు గంగ (గంగా యొక్క మానవ రూపం) ను వివాహం చేసుకున్నాడు. వారికి దేవవ్రతుడు అనే కుమారుడు పుట్టాడు. చాలా సంవత్సరాల తరువాత, దేవవ్రతుడు నిష్ణాతుడైన యువరాజుగా ఎదిగినప్పుడు, శాంతాను సత్యవతితో ప్రేమలో పడ్డాడు. సత్యవతి కుమారుడు ,వారసులు సింహాసనాన్ని వారసత్వంగా పొందుతారని రాజు వాగ్దానం చేస్తే తప్ప ఆమె రాజును వివాహం చేసుకోవడానికి ఆమె తండ్రి నిరాకరించారు. దేవవ్రతుడి హక్కులను తిరస్కరించడానికి ఇష్టపడని శాంతనుడు, అలా చేయటానికి నిరాకరించాడు, కాని ఈ విషయం తెలుసుకున్న యువరాజు సత్యవతి ఇంటికి వెళ్ళాడు, సింహాసనాన్ని త్యజించి జీవితాంతం బ్రహ్మచర్యంలో ఉంటానని ప్రతిజ్ఞ చేశాడు. రాజు, తన తండ్రి, ఆమెను వివాహం చేసుకోవటానికి యువరాజు సత్యవతిని ఇంటికి తీసుకువెళ్ళాడుశాంతనుడు తన కుమారుడితో ఎంతగానో సంతోషించబడ్డాడు, అతను దేవవ్రతుడి కి తన స్వంత మరణానికి సమయం ఎంచుకునే

# రామాయణం



వరం ఇచ్చాడు.

కాలక్రమేణా, శాంతనుడు, సత్యవతికి ఇద్దరు కుమారులు జన్మించారు. వెంటనే, శాంతనుడు మరణించాడు. సత్యవతి కుమారులు అప్పటికీ చిన్నవారే, అందువలన రాజ్య వ్యవహారాలను భీష్ముడు ,సత్యవతి నిర్వహిస్తున్నారు. కుమారులు యుక్తవయస్సు వచ్చేసరికి, పెద్దవాడు కొంతమంది గాంధర్వులతో (స్వర్గపుగంధర్వులతో ) వాగ్వివాదంలో మరణించాడు, కాబట్టి చిన్న కుమారుడు విచిత్రావిర్య సింహాసనం పొందాడు. భీష్ముడు పొరుగున ఉన్న రాజ్యానికి చెందిన ముగ్గురు యువరాణులను అపహరించి హస్తినాపూర్‌కు తీసుకువచ్చి విచిత్రవిర్యతో వివాహం చేసాడు . ఈ యువరాణులలో పెద్దది ఆమె వేరొకరితో ప్రేమలో ఉందని తెలిసి ఆమెను విడిచిపెట్టేసారు; మరో ఇద్దరు యువరాణులు విచిత్రవీర్యను వివాహం చేసుకున్నారు.ఇకాని పిల్లలు కలుగక పోవటం తో కుటుంబ శ్రేణి చనిపోకుండా ఉండటానికి, సత్యవతి తన కొడుకు వ్యాసుడిని పిలిచి ఇద్దరు రాణులనువ్యాసుని దగ్గరకు పంపుతుంది .

సత్యవతికి శాంతనుతో పెళ్లికి ముందు సత్యవతికి, పరాశర్ అనే గొప్ప రుషికి వ్యాసుడు జన్మించాడు. ఆనాటి చట్టాల ప్రకారం, అవివాహిత తల్లికి జన్మించిన బిడ్డను తండ్రిదగ్గర పెరుగుతాడు . ఆ విధంగా, వ్యాసుడిని శాంతాను కొడుకుగా పరిగణించవచ్చు .హస్తినాపూర్‌ను పరిపాలించిన కురు వంశాన్ని శాశ్వతం చేయడానికి ఉపయోగించవచ్చు. ఈ విధంగా, నియోగ్ ఆచారం ప్రకారం, ఇద్దరు రాణులు ఒక్కొక్కరికి వ్యాసుడి వల్ల కుమారులు కలిగారు : పెద్ద రాణికి ధృతరాష్ట్రుడు అనే గుడ్డి కుమారుడు జన్మించాడు, మరియు చిన్నవారికి పాండు అని పిలువబడే అనారోగ్యకరమైన కుమారుడు జన్మించాడు. ఈ రాణుల పనిమనిషికి విదురుడు అనే కుమారుడు జన్మించాడు. భీష్ముడు ఈ ముగ్గురు అబ్బాయిలను చాలా జాగ్రత్తగా పెంచి, ధృతరాష్ట్రుడు దేశంలోని అన్ని యువరాజుగా చేసాడు .పాండు యుద్ధం మరియు విలువిద్యలో చాలా నైపుణ్యం కలిగి ఉన్నాడు, విదురుడు జ్ఞానం, రాజకీయాలు మరియు రాజనీతిజ్ఞత యొక్క అన్ని శాఖలను తెలుసు.

హస్తినాపురం ఖాళీ సింహాసనాన్ని నింపే సమయం వచ్చింది. వికలాంగుడిని రాజుగా ఉండటానికి చట్టాలు అడ్డుకున్నందున పెద్దవాడు ధ్రతరాష్ట్రుడిని బదులుగా పాండు కిరీటం పొందారు. భీష్ముడు గాంధారితో ధృతరాష్ట్రుడి వివాహం, మరియు పాండు కుంతి మరియు మాద్రితో వివాహాలు జరిపారు. చుట్టుపక్కల ప్రాంతాలను జయించడం ద్వారా పాండు రాజ్యాన్ని విస్తరించాడు. దేశంలో విషయాలు సజావుగా నడుస్తుండటంతో, , పాండు తన అన్నయ్యను రాష్ట్ర వ్యవహారాలను చూసుకోమని కోరాడు. కొంతకాలం సెలవు కోసం తన ఇద్దరు భార్యలతో అడవులకు వెళ్ళాడు .

(ఇంకా ఉంది )



# కాకి నలుపు

.చాలాకాలం నాటి సంగతి, అప్పుడు కాకులన్నీ తెల్లగా వుండేవట! ఆవును అచ్చం మన కొంగలాగే కాకులన్నీ తెల్లగా వుండేవట.

అప్పుడు గుడ్లగూబలు అద్దకం పని చేసేవట. అద్దకం పనంటే తెలుసుగా గుడ్డలకు రంగులు వెయ్యడం. తెల్లగుడ్డలకు నలుపు, ఎరుపు, పసుపు, ఆకుపచ్చ, నీటి లాంటి రంగులు వెయ్యడం.

ఇలా వుంటే ఓ కాకి గుడ్లగూబ రంగులు వేసేచోటికి ఓ రోజు వచ్చిందిట. అది చేసే రకరకాల రంగులు చూసింది. ఆ రంగులు ఎంత బావున్నాయో అనుకొంది.

'ఛ... నా రంగు ఏమీ బాగాలేదు. తెల్లగా పాలిపోయినట్టుంది. ఆ నీలిరంగు ఎంత ముచ్చటగా వుందో! అలాంటి రంగు వుంటే ఎంత బావుణ్ణు' అనుకొంది కాకి, గుడ్లగూబ దగ్గరికి వచ్చి 'గూబ బావా! గూబ బావా! నాక్కొంచెం నీలిరంగు వేసి పెట్టవూ?' అని అడిగింది.

'ఎవరి రంగు వారికుంటే మంచిది. మనమేం గుడ్డలమా రంగులు మార్చేసుకోడానికి' అనింది గూబ. అయినా కాకి వినలేదు. నీలిరంగు వెయ్యమని కాళ్ళా వేళ్ళా పడింది.

గూడా సరేనంది.

రంగులు కలుపుకోడానికి గూబ దగ్గర పెద్దపెద్ద కుండలున్నాయి. ఆ కుండల నిండా రంగులున్నాయి. ఒక్కో కుండలో ఒక్కో రంగు. ఒక్క తెలుపు తప్పఎన్నిరంగులో! కావల్సిన ప్రతి రంగూ వున్నాయి గుడ్లగూబ దగ్గర.

గుడ్లగూబ కాకిని ఒక పెద్ద కుండ మీద నిలుచోమని చెప్పింది. ఇక నీలిరంగు వేయడం మొదలు పెట్టింది. కాకి రెక్కలు బాగా విప్పుకొని రంగు వేయించుకోసాగింది.

కాకికి ఎంత సంతోషంగా వుందో చెప్పలేము. "కాకులన్నిటిలో నేనే నీలిరంగు కాకిని కాబోతున్నాను. అందరూ నన్ను చూసి అసూయపడి పోతారు. వెంటబడతారు." అని దానికి కొంచెం గర్వం కూడా పుట్టుకొచ్చింది. ఎప్పుడెప్పుడు రంగు వెయ్యడం

పూర్తవుతుందా, ఎగిరిపోదామా అనుకోసాగింది. తన రెక్కల్ని ఇటూ అటూ ఆడిస్తూ చూసుకోసాగింది."అదిగో ఇలా కదిలితే రంగు వెయ్యడం కుదరదు. కొంచెం ఓపిగ్గా వుండాలి. రంగు వెయ్యించుకోగానే సరిపోదు. బాగా అరబెట్టుకోవాలి. అప్పటిదాకా ఎగరకూడదు. తెలిసిందా" అని జాగ్రత్తలు చెబుతూ రంగు వేస్తోంది. గూబ..

అయినా మన కాకి వింటేగా, దాని ముచ్చటలో అది వుంది. తన రెక్కల్ని తిప్పుకొంటూ చూచుకోసాగింది.

ఇంతలో జరగరానిది జరిగిపోయింది. కాకి కాలుజారి కుండలో పడిపోయింది. ఆ కుండలో ఏముందనుకొన్నారు? నల్లరంగు. అలాంటిలాంటి నల్లరంగు కాదు. చీకటిలాంటి నలుపు, కాటుక లాంటి నలుపు.

ఇంకేముంది? కాకి ఆ రంగులో మునిగిపోయింది. బయటికి రావడానికి నానా తంటాలు పడింది. గిలగిలా కొట్టుకొంది. ఆఖరుకు ఏదో ఒకలాగున కుండలోంచి ఎగిరి బయటపడింది. ఒక కొమ్మ మీద కూచుని తన వొళ్ళంతా చూచుకొంది.

'చూస్తే ఏముంది? రెక్కలంతా నలుపు, కాళ్ళు, ముక్కూ, కళ్ళు, తల ప్రతి ఒక్కటీ వెలుపు, కాటుకలాంటి సలుపు, తన నిగనిగలాడే నీలిరంగు కనిపిస్తే వొట్టు, సొంతరంగు తెలుపైనా మిగల్లేదు.

కాకికి కడుపు మండిపొయ్యింది. ఏడుపు ముంచుకొచ్చింది. గుడ్లగూబ మీదు ఎక్కడాలేని కోపం వచ్చింది. అంతా దీని చేతగానితనం – దీని దుర్మార్గం అనుకొంది.

అమాంతం దాని మీద పడి చీల్చేయాలనుకొని వెంటబడింది. గూబకు భయం పట్టుకొంది. పరుగెత్తి కన్పించకుండా దూరంగా పారిపోయింది.

అప్పటి నుంచి కాకులన్నీ నల్లగా అయిపోయ్యాయి. గుడ్లగూబల కూర కాకులకూ పడకుండా పోయింది. ఒకదాని కొకటి శత్రువులుగా మారిపోయాయి.

గుడ్లగూబలు కాకుల కంటబడకుండా రాత్రిళ్ళు మాత్రం తిరగడం మొదలు పెట్టాయి, పగళ్ళు ఏ చెట్టు తొర్రల్లోనో దాక్కొని కాలం గడపసాగాయి. ఎందుకంటారా? కొంచెం చీకటి పడితేచాలు కాకులకు కళ్ళు కనబడవుగా! అందుకని..


చూడండి, ఒక్కకాకికి నీలిరంగు కోసం కోరిక పుట్టడం ఎంత గొడవ దారితీసందో. కాకులకూ గుడ్లగూబలకూ ఎన్ని కష్టాలు తెచ్చిపెట్టిందో.

★★★



# మెదడుకు మేత–1

## ఈ లెక్కల లెక్క తెల్చేయండి ......




1)


| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| | 7 | | 8 | | 12 | |
| 2 | 21 | 8 | 35 | 8 | ? | ? |
| | 4 | | 11 | | 7 | |

2) 742 (8710) 138

395 (12167) 972

819 (?) 356

# ACTION VERBS







# కోడి –ధ్యానం

ముల్లా ఒక రోజున అలవాటు కొద్దీ సంతలో అటూ ఇటూ తిరుగుతున్నాడు. కాసులు లేవు గనక కొనగలిగింది లేదు. కంటితో చూడడమే సంతృప్తి. ఒకచోట ఒకతను ఒక పక్షిని అమ్ముతున్నాడు. ఆ పక్షిని ఇంతకు ముందెప్పుడూ చూసినట్లు లేదు. రంగులతో అది భలే హంగుగా ఉంది.

‘వంద లీరాలు! వంద లీరాలు!’ పక్షి ధర గట్టిగా చెప్పుకొచ్చాడు అమ్ముతున్న అతను.

‘ఒక పక్షికి వంద లీరాలా? ఒక్కక్షణం అవాక్కయ్యాడు ముల్లా. మెరుపులా ఏదో ఆలోచన తోచి ఇంటికేసి పరుగెత్తి, తన సీమకోడిని తెచ్చాడు. పక్షిని అమ్ముతున్నతని పక్కనే చోటు చేసుకుని, ‘రెండువందల లీరాలు’ అంటూ అరవసాగాడు.

చూసినవాళ్లంతా నవ్వసాగారు. ఈ సీమకోడిని రెండువందల లీరాలిచ్చి కొనేంత పిచ్చివాళ్లు ఆ ఊళ్లోనే ఎవరూ లేరని అర్థం!

‘మరతను ఆ వింతపక్షిని వంద లీరాలంటే కొంటారేమిటి?’ అమాయకంగా అడిగాడు ముల్లా.

‘అది వింతపక్షి కాదు. గొప్ప పక్షి! అది చిలుక తెలుసా?’ అన్నారు వాళ్లు.

‘చిలుకయితే ఏమిటట గొప్ప?’ అడిగాడు ముల్లా.

‘అయ్యో! నీకు ఇది కూడా తెలియదా? చిలుక అంటే అచ్చంగా మనిషిలా మాట్లాడే పక్షి.

ఏమిటనుకున్నావ్?’ అన్నారు వాళ్లు.

ముల్లాకు బుర్ర తిరిగింది. ఒక్కక్షణం ఆలోచించాడు. మెరుపులాంటి ఆలోచన వచ్చింది.

‘ఆ చిలుక కేవలం మాట్లాడుతుంది. మరి నా కోడి ధ్యానం చేస్తుంది తెలుసా?’ అన్నాడు తెలివిగా.

క★★★★




# ముగ్గురు మిత్రులు

రామాపురం చిన్న పట్టణం. ఆ వూళ్లో ముగ్గురు ఆప్త మిత్రులు ఉన్నారు.వాళ్లు బాల్యం నుండి కలసి మెలసి ఉండేవారు.

ఒకటో తరగతి నుండి ఒకే బడిలో చదివేవారు. మొదటి వాడు నరేంద్ర.వాణ్ణి అందరూ " భట్టీ " అనే వారు.కారణం.. నరేంద్ర ఎప్పుడూ తరగతిలో మొదటి మార్కులు సాధించే వాడు.

పుస్తాకాలలోని పాఠాలు, గురువులు నేర్పేది.. అన్నీ అలాగే కంటతా పట్టేవాడు.రాసేవాడు.

రెండవ వాడు రమణ. తరగతిలో ఎప్పుడూ సెకండ్ మార్కులు తెచ్చుకొనేవాడు. రోజూ చదివే వాడు కాదు.

వారంలో శని ఆదివారాలు మాత్రమే.. పుస్తకాలు ముందేసుకొని కూర్చొనేవాడు. హోమ్ వర్క్ కూడా పెండింగ్ పెట్టి..టీచర్ల దగ్గర దెబ్బలు తినేవాడు.

మూడో అబ్బాయి.. వేణు. వాడికి సదువు సంధ్యల కన్నా ఆటలంటేనే మక్కువ ఎక్కువ. ఎప్పుడూ స్కూల్ గ్రౌండ్ లోనే కాలం గడిపే వాడు. అటెండెన్స్ వేసుకోవడానికి మాత్రమే క్లాస్ రూమ్ కి వచ్చేవాడు. వాడి చదువంతా పరీక్షలకు ముందు సాగేది..అంతే. టెంత్ పరీక్షలు ముగిసి..రిజల్ట్స్ వచ్చాయి. అందరూ అనుకున్నట్టుగానే..నరేంద్ర స్కూల్ ఫస్ట్ కాగా..రమణ రెండో ర్యాంక్ సాధించాడు.

ఇక మూడో వాడు..వేణు..అత్తెసరు మార్కులతో గట్టెక్కాడు. పది తర్వాత ఉద్యోగ రీత్యా వారి తల్లి తండ్రులు వేరే వేరే ఊర్లకు బదిలీ అయ్యారు. ముగ్గురు మిత్రులు.. చెరో దారీ అయ్యారు.వాళ్ల మధ్య కొన్నాళ్ళు ఉత్తర ప్రత్యుత్తరాలు సాగాయి కానీ..కాల క్రమాన అవీ కరువయ్యాయి.

కాలగర్భంలో.. ఇరవై ఏళ్లు గడిచి పోయాయి.

# కథ

నరేంద్ర చదువులో టాప్ గా రాణించి.. గ్రూప్ ఒన్ ఆఫీసర్‌గా సెలెక్ట్ అయ్యాడు.

రెండో వాడు..రమణ గ్రూప్ ఫోర్ ఉద్యోగం సంపాదించాడు.

మూడో వాడు..వేణు గురించి ఎవరికీ ఏమీ తెలిసి రాలేదు.

అదృష్టవశాత్తూ.. నరెంద్ర ఆర్డీవోగా ఉన్న చోటికే జూనియర్ అసిస్టెంట్ గా రమణ వచ్చి చేరాడు.

ఒకే చోటు పని చేస్తున్నా..ఆ ఇద్దరు మిత్రులు మధ్య మాటలు, మునుపటి స్నేహమూ లేదు.

ఉద్యోగ అంతరాలు వారిని దూరం పెట్టాయి.

మరో ఏడాది గడిచే సరికి..ఆ జిల్లా కలెక్టరు బదిలీ పై మరో జిల్లా కు వెళ్లాడు. త్వరలో కొత్త కలెక్టర్ వస్తారని తెలిసింది.

ఆ రోజు రానే వచ్చింది.కొత్త కలెక్టర్ రాష్ట్ర రాజధాని నుండి వచ్చారు. జిల్లా ఉన్నతాధికారులు, రాజకీయ నాయకులు, ప్రముఖులు.. కొత్త కలెక్టర్ కోసం పళ్లు, బొకేలతో నిలబడ్డారు.

కోటు, సూటులతో కొత్త కలెక్టర్ వేణు గోపాల్ హుందాగా కారు దిగారు. ఎవరికి వారు తమను పరిచయం చేసుకొని..తాము తెచ్చిన పళ్లు, బొకేలు అందించి, పక్కన నిలుచున్నారు.

నరేంద్ర, రమణలు ఆశ్చర్యకరంగా.. ఆ కొత్త కలెక్టర్ ను చూస్తూ ఉండి పోయారు. అతను ..ఎవరో కాదు. తమ బాల్య మిత్రుడు " వేణు " గాడు.

వేణు గోపాల్ అలియాస్ వేణు బంగ్లా లోపలికి వెళ్లారు. అందరూ నిష్క్రమిస్తున్నారు..కొత్త కలెక్టర్ గురించి గొప్పగా మాట్లాడు కుంటూ.

నరేంద్ర, రమణలు..కాసేపు తటపటాయించి ఇక బయలుదేరారు.

బంగ్లా గేటు వరకూ వెళ్తున్న వారిని..కలెక్టరు బంట్రోతు వచ్చి ఆపాడు..కొత్త కలెక్టరు పిలుస్తున్నాడని చెప్పి.

ఒకింత ఆశ్చర్యం తో ఇద్దరూ..కలెక్టర్ చాబర్లోకి అడుగు పెట్టారు.

లోపల..కలెక్టర్ ఒక్కఋఏ ఉన్నారు. వీళ్లను చూస్తూనే.." రండి..రండి "..అంటూ ఆహ్వానించారు.

బంటోతును పిలిచి..కాఫీ ఇవ్వమని..ఆర్డర్ చేశారు.

ఇంతలో..కలెక్టర్ గారి భార్య హుందాగా.. చాబర్ లోకి వచ్చారు.నరేంద్ర, రమణలు అణకువగా లేచి నిలబడి ఆమెకు నమస్కరించారు.

" నమస్తే .కూర్చోండి.. " అంటూ " మీరు వేణు గారి బాల్య మిత్రులు నరేంద్ర, రమణలు కదూ " అన్నారు.

దీంతో..ఆశ్చర్య పోయిన..ఆ ఇద్దరు అవును అన్నట్టుతలలూపారు.

అప్పుడు " వేణు గోపాల్ "..చిరునవ్వుతో..

" రేయ్..! నేను మీయంత క్లవర్ స్టూడెంట్ ని కాదు.

కానీ..నేను చదువుతో బాటు ఆట పాటలకూ



ప్రాధాన్యత ఇచ్చాను. జీవితంలో..చదువొక్కటే పరమార్థం కాదు.కారాదు. నేను స్పోర్ట్స్ లో నేషనల్ చాంపియన్ గా గెలిచాను.ఈ ఐ.ఏ.ఎస్ ఉద్యోగం కూడా స్పోర్ట్స్ కోటాలో వచ్చిందే..!

" పిల్లలకు చదువు తో బాటు ఆట పాటల్లో, కల్చరల్ ఈవెంట్స్ లో కూడా తర్ఫీదు ఇవ్వాలన్నది నా తల్లిదండ్రుల అభిలాష. నాది, నా భర్య చందనది కూడా.. అదే అభిప్రాయం. చందన జిల్లా జడ్జి గా త్వరలో ట్రాన్స్ ఫర్ మీద ఈ జిల్లాకే రానున్నారు.

పిల్లలు వివేక్, కీర్తనలు కూడా చక్కగా చదువుకొంటూ ఆట, పాటలలో రాణిస్తున్నారు.

మీఇద్దరు కూడా మీ పిల్లల్ని అలాగే పెంచండి.

ఇకపై..ప్రతి ఆదివారం.. మనం మిత్రులు గా ఫ్యామిలీ లతో కలిసి గడుపుదాం.

మన పిల్లల మధ్య స్నేహమూ పెరుగుతుంది.

మన మధ్య అంతరమూ జరుగుతుంది. " అంటూ చేతులు చాచారు ఆప్యాయంగా. మళ్లీ.. ముగ్గురు మిత్రులు.. ఒకటయ్యారు..ఆ కౌగిలిలో..!

**-విజయకుమార్ గడియా**

# మానవత్వపు ముద్దులం

బాల బాలికలం
సుమనసుకులం
మానవత్వపు
పరిమళాలాలం
అనురాగపు
ముద్దులం
అమ్మానాన్నలను
ప్రేమిస్తాం
అవ్వతాతలకు
మొక్కుతాం
మొక్కలను
పెంచుతాం
పుస్తకాలను
చదువును
పూజించుతాం
గురువులను
చక్కని చదువు
కమ్మని క్రమశిక్షణను
నేర్పని
ప్రార్థిస్తాం

పెద్దల ఎడ
భయ భక్తులు
కలిగి ఉంటాం
బాల బాలికులమంతా
అన్నదమ్ములు వలే
కలసి మెలసి
ముందుకు సాగుతాం
సంపద సృష్టిస్తాం

**రాళ్లబండి సంగం నాయుడు**




# పాఠ శాల

నలుగురు విద్యార్థులు ఒక పాఠ శాల లో చదువుతున్నారు . రవి, రమ్య, శ్రావణి , కుమార్ . వారిలో ఇద్దరు ఆరవ తరగతి లో మరియు శ్రావణి, కుమార్ ఎనిమిదవ తరగతి . వారి తరగతి ఉపాధ్యాయురాలు సౌమ్య సైన్స్ టీచర్ . శ్రావణి , కుమార్ ల తరగతి ఉపాధ్యాయుడు కృష్ణ . కృష్ణ సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుడు ఇంకా శర్మ extra – co – curricular teacher. అయితే సౌమ్య టీచర్ తరగతి పిల్లలకు ముఖ్యమైన విషయాలను ( subjects ) పైన పరత్యేక శ్రద్ధను పెట్టాలి అని చెప్పింది. రవి అన్నాడు – " మరి సీసీ, ఆర్ట్స్ ఎక్స్ట్రా – కో – curricular సబ్జక్ట్స్ సంగతి ఏమిటి ?" టీచర్ అన్నది అవి అంత ఇంపార్టెంట్ కాదు , ముందు వీటిపై శ్రద్ధ పెట్టాలి అని. రమ్య అన్నది మరివాటిద్వారాకూడ మనము ఏంటో నేర్చుకుంటాము కదా ?

కృష్ణ సార్ వచ్చి నేను మాప్ రీడింగ్ గురించి explain చేస్తాను మీరు నేర్చుకుని వాటిని రేపు క్లాస్ లో గుర్తించండి. రవి అన్నాడు మాకు వాతావరణ శాస్త్రం లో క్లౌడ్స్ , హాట్ ఎయిర్ breeze , కోల్డ్ ఎయిర్ breeze . వాటిని ఎలా గుర్తిస్తారు? కృష్ణ సర్ explain చేశారు . ఇంతలో ఆ పీరియడ్ అయిపోయి శర్మ సర్ క్లాస్ స్టార్ట్ అయింది. శర్మ సర్ వచ్చి మీరు ఇద్దరు నేను చెప్పిన విధం గా చేస్తే మీకు ఎలాచేయాలి అనే విధం తెలుస్తుంది . రవి అన్నాడు టైం వేస్ట్ అని. శర్మ సర్ దానిని follow అవడం వల్ల ఉపయోగాలు ఏమిటో వివరించారు. రమ్య అన్నది సర్ నేను చేస్తాను అని . శర్మ సర్ చెప్పారు మీరు వివిధ రకాలైన మేఘాలు( clouds ) , మరియు విండ్స్ గురించి ఏమి రాయాలో , ఏమి చేయాలో చెప్పారు. పిల్లలను ఇన్ఫర్మేషన్ , చిత్రాలతో సహా తయారు చేసుకొని రమ్మన్నారు కృష్ణ సర్ . రవి చేయ లేదు . రమ్య చేసింది. కృష్ణ సర్ ఏమి చెప్పారంటే terms , definations ఇంకా general relavant information వేరే sources లో వెతికి A 4 సైజు పేపర్లో gist రాసి ఇల్లస్ట్రేషన్స్ అతికించి తీసుకు రమ్మన్నారు . రవి చేయలేదు , కానీ రమ్య చేసింది అంతే కాకుండా వేస్ట్ మెటీరియల్స్ తో ఆ చిత్రాలను తయారు చేసి శర్మ సర్ కు

# కథ

చూపించింది. అంతే కాకుండా పరీక్షలలో ఆమె చాలా బాగా రాసి ఆ బొమ్మలను దించి colours వేసి జవాబు ను ప్రెసెంట్ చేసింది . కృష్ణ సర్ చూసి రమ్య ను మెచ్చుకొని మంచి మార్కులు, గ్రేడ్ వచ్చింది. రవి ఏమి సరిగా ప్రెసెంట్ చేయలేక పోయాడు . ఈ విధంగా శర్మ సర్ ఏంటో బాగా ఉత్తేజ పరిచి అన్ని విధాలు గా పిల్లల స్కిల్స్ develop చేశారు.

ఇక శ్రావణి , కుమార్ లు సౌమ్య టీచర్ ఇన్వెర్టిబ్రేట్స్ గురించి ఎక్స్ప్లయిన్ చేసింది. కుమార్ ఎక్కువ interest చూపించేవాడు . శ్రావణి కొద్దిగా lazy ఇద్దరి ప్రెసెంటేషన్ లో తేడా ను గమనించిన శర్మ సర్ క్రియేటివ్ గా ఎలా ప్రెసెంట్ చేయాలో చెప్పారు. కుమార్ తన ప్రసేన్ టేషన్ ను వివిధ బిమ్మలను ఉదాహారణలతో సహా వేస్ట్ మెటీరియల్స్ తో తయారు చేసి పేపర్ ప్రెసెంటేషన్ చేసాడు అందరు మెచ్చుకున్నారు. పరీక్షల్లో బొమ్మలకు రంగు వేసి శర్మసిర్ చెప్పిన విధంగా చేసి మంచి మార్కులను , గ్రేడ్ ను స్వంతం చేసుకున్నాడు. ఈ విధం గా రమ్య మరియు కుమార్ లు వారి శర్మ సర్ చెప్పిన విధం గా చేసి అన్ని స్కిల్స్ ని అభివృద్ధి పరుచుకుని అన్నింటిలో భాగస్వామ్యాన్ని పొందారు ఆ తర్వాత రవి , శ్రావణి లు కూడా శర్మ సర్ చెప్పిన విధంగా చేసి వారు కూడా అభివృద్ధిలోకి వచ్చారు.

ఆ తర్వాత సౌమ్య టీచర్ మరియు కృష్ణ సర్ వీరు కూడా తమ బోధనా పద్ధతిని కొద్దిగా శర్మ చెబుతున్న విధం గా మార్చుకుని పిల్లలను అభివృద్ధి పథంలో నిలిపారు.

శర్మ సర్ పాటిస్తున్న పద్ధతి ఏమిటంటే టాపిక్ రివ్యూస్, సబ్జెక్టు రివ్యూస్ , స్టోరీ రివ్యూస్ , బెస్ట్ విత్ వేస్ట్ మెటీరియల్స్ 3- d ఐటమ్స్ తయారీ చేయించడం వాటిని exhibition లో పెట్టించడం లాంటివి చేస్తుండే వాడు. అంటే చిల్డ్రన్స్ involvement ఎక్కువగా చేసి వారికి బెనిఫిట్ చేస్తున్నారు. ఈ విధంగా అభివృద్ధి చేయిస్తున్న శర్మ సర్ ను ఆ పాఠ శాల ప్రిన్సిపాల్ అభినందించి బెస్ట్ టీచర్ అవార్డు ఎంపికకు పంపించారు ఆ విధంగా శర్మ సర్ అందరికి ఇన్స్పిరేషన్ గా మారారు. ఉత్తమ ఉపాధ్యాయుని గా మంచి పేరు సంపాదించు కున్నారు.

**-కే. జయంత్ కుమార్**




# పరుగు పందెం

అది ఒక దట్టమైన అడవి. అక్కడ ఒక తాబేలు నివసిస్తూ ఉండేది. ఒక సారి ఆ తాబేలుకు మరియు కుందేలుకు మధ్య పరుగు పంద్యాల పోటీ పడి కుందేలు తన పరుగుదల పైనున్న అతి విశ్వాసంతో పరుగు పంద్యాల మధ్య నిద్రపోయి ఓడిపోయిన విషయం అందరికి తెలుసు. నిదానమైన సరే ఏదైనా సాధించగలమని తాబేలు విజయం అందుకు సాక్షిగా నిలిచింది. నిదానమే ప్రధానము, ఏదైనా అని చాటి చెప్పింది.

ఇప్పుడు మళ్ళీ పరుగు పంద్యాల ఏర్పాటు చేయటానికి అడవిలో అందరు కలిసి అడవి రాజు సింహంగారు ఆధ్వర్యంలో సమావేశమయ్యారు. “మళ్ళీ తనకు తాబేలు మధ్య పరుగు పందేలు ఏర్పాటు చేయాలనీ” కుందేలు కోరుతూ ఈ సారి ఎలాగైనా పందెం గెలవచ్చని అంచనా వేసిది. కానీ అందుకు ఎవరు అంగీకరించలేక పోయారు. ఎందుకంటే తన తప్పు తెలుసుకున్న కుందేలు ఈ సారి తప్పును దిద్దుకొని గెలిచే అవకాశం ఎక్కువగా ఉన్నందువల్ల ఎవ్వరు ఒప్పుకోలేదు. తన మూర్ఖత్వం, అతి విశ్వాసంవల్ల అప్పుడు అందరూ నవ్వుకున్నారు.

ఈ సారి గెలిచిన తాబేలుకు తోడుగా పరుగులిడేందుకు నత్త ముందుకు వచ్చి తన అభిప్రాయం తెలిపింది. ఇది చూసిన అన్ని ప్రాణిలు నవ్వుకున్నారు కానీ, తాబేలు – కుందేలు పందే ఫలితాలవాళ్ళ వెంటనే గంభీరంగా ఉండిపోయారు. దీనికి అడవి రాజు సింహంగారు పచ్చ జండా ఊపగా పరుగు

పంద్యాలకు తెరతీసింది.

ఆ తరువాత రోజు పరుగు పందెం ప్రారంభమైనాయి తాబేలు మరియు నత్త సిద్ధంగా వున్నాయి. ఇదెక్కడి చోద్యం అని కొందరు నవ్వుకున్నారు. ఒకటి – రెండు – మూడు లెక్క పెట్టగ పరుగు లంఘించుకున్నారు. ఇక్కడ పరుగు అంటే చూసేవాళ్లకి నడక మాదిరి కనిపించిన పోటీలో పాల్గొన్నవారి మనసులో వారి అతి నడకే వారికి పరుగుల అనిపిస్తుంది. ఒక్క గంట గడిచింది, వారి నడకకు తాబేలు 0.21 నుంచి 0.48 కిలోమీటర్ వరకు నడిస్తే నత్త దానిలో సగానికి సగం మాత్రమే నడిచింది. పందెం చూసేవాళ్ళకి కొందరు ఆవలిస్తూ అక్కడే పాడుకుండిపోయాయి, కానీ అదే జాతికి చెందిన నత్త –

# కథ

తాబేలు మిత్రులు వాటికి ఊపు తెప్పిస్తూ ప్రోత్సహిస్తూ ఉన్నాయి.

వాస్తవంగా నత్తకన్నా కొంత జోరు నడక గల తాబేలు పరుగులో ముందు ఉండగా వెనక్కి తిరిగి చూసింది, వెనక ఎవ్వరూ కనబడలేదు, కానీ దూరంలో మసక మసకగా నత్త రావడం కనబడింది. నడిచి నడిచి అలసిపోయిన తాబేలుకు వెనకటి సారి కుందేలుకు వచ్చిన ఆలోచనే వచ్చి నిద్రకు ఉపక్రమించడానికి పక్కకి వెళ్లి పడుకుండిపోయింది.

గంటలు–గంటలు గడిచిపోయాయి. ఒకెసారి జోరుగా కేకలు వినబడేసరికి ఉలిక్కిపడి ఒక్కసారి తలవిదిలించి మేల్కొనండి తాబేలు, దూరంలో నత్తకు సన్మానం చేస్తూ ఆనంద కేకలతో ఆ ప్రదేశం మారుమోగిపోతూ వుంది. అప్పటికే తాబేలుకు తన తప్పు అర్థమైంది. ఇక చేసింది ఏమి లేక తాను ఓడిపోయానని బిక్కు మొహం వేసుకుని చూస్తూ వుంది పోయింది.

నీతి: అతి విశ్వాసం అహంకారానికి కారణం. చిన్నవారైనా తక్కువ అంచనా వేయరాదు.

**- సోమ సురేష్**



# కథ



# సంబరం

ఆ రోజు భోగి పండుగ.తెల్లవారుఝామున్నేలేచి భోగిమంట వేశాడు రాము.ఎర్రని నాలుకలు చాచి ఆకాశాన్ని అంటుకోవడానికి పోటీ పడుతున్నట్లు మంటలు చెలరేగి పోతున్నాయి.రాము తన భోగి మంటే పక్కవారి భోగి మంట కంటే చాలా ఎత్తుగా ఉందని చప్పట్లు చరుస్తూ కేరింతలు కొడుతున్నాడు.

సంక్రాంతి సెలవలు ఇచ్చింది మొదలు రోజూ పొలానికి వెళ్లి ఎండు తాటాకులు చాలా తెచ్చి కుప్పగా వేశాడు.అవి ఇప్పుడు బోగిమంట వేసి ఉత్సాహ పడుతున్నాడు.చుట్టుపక్కల అన్ని మంటల కంటే తనదే ఎక్కువ ఎత్తుగా ఉండడంతో గర్వంతో అతని చాతి ఉప్పొంగింది .

తెల తెల వారుతూ ఉండడడంతో దర్జీ దగ్గర కుట్టడానికి ఇచ్చిన తన బట్టలు గుర్తుకు వచ్చాయి రాముకు.ఒక్క ఉదుటున దర్జీ హుస్సేన్ దగ్గరకు పరుగెత్తాడు.అక్కడ పరిస్థితి చూడగానే నీరు గారిపోయాడు.కుట్టవలసిన బట్టలు గుట్టలు గుట్టలుగా పడిఉన్నాయి.కొంత నిరాశ ఆవహించింది.

"తన బట్టలు ఎక్కడ ఉన్నాయో" అని ఆత్రంగా కళ్ళతోనే వెదికాడు.

"అన్నా నా గుడ్డలు కుట్టావా?" దీనంగా మొహం పెట్టి అడిగాడు రాము.

"పెద్ద పండగ రేపుగా,రాము. రేపు నీవు స్నానం చేసే లోపు కుట్టిస్తాలే" బుజ్జగింపుగా చెప్పాడు హుస్సేన్.

గత కొన్ని రోజులనుంచి నిద్రలేనట్లు అతని మొహం పీక్కు పోయి కళ్ళు గుంతలు పడి ఉన్నాయి.అతని వాలకం చూసి గట్టిగా అడగలేక మౌనంగా తలూపి భారమైన హృదయంతో,దిగాలుగా వెనుదిరిగాడు రాము.

★★★★★

బట్టలు కొనడానికి,రాము పండగ నెల పెట్టినప్పటినుండి వాళ్ళ అమ్మ,నాన్నను అడుగుతూనే ఉన్నాడు.డబ్బులు లేవని,సర్ది చెప్పుకుంటూ పండగకు మూడు రోజుల ముందు



# కథ

కొనిచ్చారు.అప్పటికే దర్జీ హుస్సేన్ దగ్గర కుట్ట వలసిన బట్టలు గుట్టలు పడి ఉన్నాయి.

బడులకు సంక్రాంతి సెలవులు కావడంతో రాము మకాం దర్జీ హుస్సేన్ ఇల్లే అయింది ..! ఉదయం నుంచి సాయంత్రం వరకు అక్కడే కూర్చునే వాడు.అలా అలా భోగి వచ్చింది. వెళ్ళింది కూడా ..!

రాముకు రెండు జతల బట్టలు మాత్రమే ఉన్నాయి. ఒకటి ఒంటిమీద ఉంటె,ఇంకొకటి దండెం మీద ఉంటుంది.సంక్రాంతికి బట్టలు కుట్టిస్తే మళ్ళి సంక్రాంతి వరకు అదే జతతో సర్దుకోవలసిందే.అనుకోకుండా ఇంట్లో పెళ్లి లాంటిది జరిగితే కొత్త జత ఒకటి వచ్చి చేరుతుంది.

పెద్ద పండగ రోజు రాము ఉడుకు ఉడుకు నీళ్ళు పోసుకొని తుండు గుడ్డ అడ్డం కట్టు కున్నాడు.ఇప్పటికైనా హుస్సేన్ తన బట్టలు కుట్టాడెమో అని కట్టుకున్న తుండుగుడ్డతోనే హుస్సేన్ దగ్గరకు లగెత్తాడు.

"అన్నా ..! నా బట్టలు" నసిగాడు.

తలెత్తి చూసిన హుస్సేన్,"నాంచారమ్మ చేతిలో గుండీలు వేస్తున్న చొక్కా నీదే రాము.కొంచం అలా కోర్చో, చిటికెలో అయిపోతుంది." అన్నాడు చిరునవ్వును మొహానికి పులుముకొంటూ.

దుస్తుల రూపంలోకి వచ్చిన తన బట్టలను చూడగానే సంబరం అనిపించింది రాముకు.

హుస్సేన్,చిటికెలో అయిపోతుందని అన్నాడు కానీ.. చొక్కాకు, నిక్కరుకు కాజాలు గుండీలు వేసే సరికి సగం పండగ అయిపోయింది.

అప్పటి దాకా ఓపికగా కూర్చున్న రాము చేతిలో ఆ జత పడగానే,ఏనుగు ఎక్కినంత సంబరం కలిగింది.నాలుగు రోజుల ఎదురు చూపుకు తెరపడింది.

కోటిరూపాయలు లాటరీ తగిలిన కూడా అంత సంతోషం కలగదేమో ..! రాము మొహం వెయ్యి దీపాలు వెలిగినట్లు వెలిగి పోయింది. సంతోషంతో కేరింతలు కొడుతూ తుర్రుమన్నాడు.అది చుసిన హుస్సేన్ మొహంవికసించింది.

**-కాకర్ల రమణయ్య**

# సైన్స్ కథలు ..



## అబ్దుల్ కలాం

భారత 11 వ రాష్ట్రపతి, క్షిపణి శాస్త్రవేత్త. అతని పూర్తిపేరు అవుల్ పకీర్ జైనులబ్దీన్ అబ్దుల్ కలామ్. తమిళనాడు లోని రామేశ్వరంలో పుట్టి పెరిగాడు. తిరుచిరాపల్లి లోని సెయింట్ జోసెఫ్ కళాశాలలో భౌతిక శాస్త్రం అభ్యసించాడు. చెన్నైలోని మద్రాస్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాల నుంచి ఏరోస్పేస్ ఇంజనీరింగ్ పట్టాపొందాడు.,భారత రాష్ట్రపతి అయ్యేనాటికి తన జీవితంలో నాలుగు దశలు దాటి వచ్చారు.

మొదటి దశ (1963-82)

ISRO లో వివిధ హోదాల్లో పనిచేశారు.

తుంబా ఉపగ్రహ ప్రయోగ వాహక బృందంలో చేరాడు. అక్కడే S.L.V-3 మిషన్ ప్రాజెక్టు డైరెక్టర్ అయ్యాడు.

కలాం నేతృత్వంలోని స్వదేశీ ఉపగ్రహ ప్రయోగ వాహనం (S.L.V-3) ద్వారా రోహిణి అనే శాస్త్ర పరిజ్ఞాన సంబంధ ఉపగ్రహాన్ని 1980లో విజయవంతంగా కక్ష్యలోకి ప్రవేశపెట్టింది.

మన రాకెట్ వ్యవస్థ బలం పుంజుకుంది కలాం హయాంలోనే.

రెండో దశ (1982-92)

1992లో DRDO (డిఫెన్స్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్)లో చేరారు.

DRDO డైరెక్టర్‌గా ఆయన ఇంటిగ్రేటెడ్ గైడెడ్ మిసైల్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్‌కు సారథ్యం వహించాడు.

కలాం ఆధ్వర్యంలో తయారైన మిసైల్స్

నాగ్ (యాంటీ ట్యాంక్ గైడెడ్ మిసైల్)

పృథ్వీ (బాటిల్ ఫీల్డ్ మిసైల్)

ఆకాశ్ (ఎయిర్ మిసైల్)

త్రిశూల్ (క్విక్ రియాక్షన్ ఎయిర్ మిసైల్)

అగ్ని (మధ్యశ్రేణి మిసైల్)

ఆయనను 'మిసైల్ మ్యాన్ ఆఫ్ ఇండియా' అని పిలుస్తారు.

మూడో దశ (1992-2001)

1992లో భారతదేశ రక్షణ మంత్రికి సాంకేతిక సలహా

దారు అయ్యాడు.

ఈయన కృషి ఫలితంగానే 1998లో పోఖ్రాన్ –II అణు పరీక్షలు విజయవంతంగా జరిగాయి.

ఫలితంగా భారతదేశం అణ్వస్త్ర దేశాల సరసన నిలిచింది.

నాలుగో దశ: 2001 ప్రారంభం

2001లో అన్నా యూనివర్సిటీలో టెక్నాలజీ అండ్ సొసైటీ ట్రాన్స్‌ఫర్మేషన్ ప్రొఫెసర్‌గా చేరారు.

టెక్నాలజీ లక్ష్యాల సాధనలో తన కలలను సాకారం చేసుకునేందుకు యువకుల మేథస్సుకు చురుకు పుట్టించాలనుకున్నారు. 2003 ఆగస్టులోగా లక్ష మంది విద్యార్థులను కలిసి ఆయన ప్రసంగాలతో స్ఫూర్తినిచ్చారు. అప్పటికే 40 వేల మందిని కలిశాక 2002, జూలై 25న రాష్ట్రపతిగా ఎన్నికయ్యారు.

ఈయనకు 1981లో పద్మభూషణ్, 1990లో పద్మవిభూషణ్, 1997లో భారతరత్న పురస్కారాలు లభించాయి.

30 విశ్వవిద్యాలయాల నుంచి డాక్టరేట్స్ అందుకున్న గొప్ప వ్యక్తి.

రాసిన పుస్తకాలు

ఇండియా 2020

ఇగ్నైటెడ్ మైండ్స్

ఇండియా మై డ్రీమ్

ఎన్విజియోనింగ్ యాన్ ఎంపవర్డ్ నేషన్

స్వీయజీవిత చరిత్ర – 'వింగ్స్ ఆఫ్ ఫైర్'

ఇతరులు రాసిన జీవిత చరిత్రలు

ఎటర్నల్ క్వెస్ట్– లైట్ అండ్ టైమ్స్ ఆఫ్ డాక్టర్ అవుల్ పకీర్ జైనులాబ్దీన్ అబ్దుల్ కలాం

ప్రెసిడెంట్ ఎ.పి.జె కలాం

ఎ.పి.జె అబ్దుల్ కలాం –ద విజనరీ ఆఫ్ ఇండియా

సైంటిస్ట్ టు ప్రెసిడెంట్ –ఎ.పి.జె. అబ్దుల్ కలాం

ఎ లిటిల్ డ్రీమ్ (డాక్యుమెంటరీ ఫిల్మ్)

★★★★

# నీతి చంద్రిక కథలు






ఆచార్య ఇరపని
మాధవి

## జింక – కాకి – నక్క కథ

మగధ దేశంలో మందారవతి అనే వనంలో చాలా రోజుల నుండి జింక, కాకి స్నేహంగా ఉంటూ నివసిస్తున్నాయి. ఆ జింక బాగా బలంగా ఉండి వనంలో స్వేచ్ఛగా తిరుగుతూ ఉండేది. దానిని ఒక నక్క చూసి " ఇది బాగా బలిసి ఉంది, ఎలా దీని మాంసం నాకు దొరుకుతుంది? దీనికి నమ్మకం కలిగిస్తాను" అనుకుంటూ జింక దగ్గరకు వెళ్లింది. నక్క జింకను మిత్రమా క్షేమమా అని అడిగింది. నీవెవరవని జింక అడుగగా " నేను నక్కను, నా పేరు సుబుద్ధి. నా బంధువులందరూ నన్ను ఒంటరిని చేసి వెళ్లారు. ఈ అడవిలో ప్రాణముండి చచ్చినవాడిలా ఉన్నాను. దేవుడి తోడు నిన్ను చూడగానే నా బంధువులందరూ వచ్చినట్లు అనిపించింది. మంచివారిని చూస్తే దోషాలన్నీ పోయి అన్ని శుభాలు కలుగుతాయని పెద్దలు చెబుతారు. దానికిదే నిదర్శనం. నేను నీతో స్నేహం చేయాలని ఆశపడుతున్నాను. నా కోరిక తీర్చు" అనగా సరేనని జింక నక్కను వెంటబెట్టుకొని వెళ్లి సాయంత్రానికి తన నివాసాన్ని చేరింది. అక్కడ మందారచెట్టుపై ఉన్న కాకి నక్కను చూసి ఎవరితడని అడిగింది.

దానికి జింక "ఇతడు సుబుద్ధి అనే నక్క. నా స్నేహం కోరి వచ్చాడు" అని చెప్పింది. ఆ మాటలు విన్న కాకి " కొత్తగా వచ్చిన వారిని నమ్మవచ్చా? నువ్వు చేసిన పని మంచిది కాదు. కులశీలాలు తెలుసుకోకుండా ఎవ్వరినైనా నివాసంలో చేర్చుకోవటం మంచిది కాదు" అంటూ జింకకు జరద్గవం కథ చెప్పి కొత్తవారిని నమ్మకూడదు అని చెప్పింది. దానికి నక్క కాకిని కోపంగా చూస్తూ "మొదటిసారి నిన్ను చూసినప్పుడు నువ్వూ జింకకు కొత్తవాడివే, అయినా మీ స్నేహం రోజురోజుకీ పెరగటం లేదా? నీకు ఎదురుచెప్పేవారు లేరని నీతులంటూ నోటికి వచ్చినవి చెబుతున్నావు. పండితుడు లేని దగ్గర కొంచెం తెలివి కలవాడు కూడా గొప్పవాడుగా సన్మానించబడతాడు. చెట్లు లేనిచోట ఆముదపు చెట్టే మహావృక్షం కదా! వీడు తనవాడు,

# నీతి చంద్రిక కథలు

వీడు పరాయివాడు అనే తేడా బుద్ధితక్కువవారు చేస్తారు. మహాత్ములకు లోకమంతా కుటుంబమే. ఈ జింక నాకెలా బంధువో నువ్వూ అలాగే బంధువువి. ప్రపంచం ఉన్నంతకాలం మనం బ్రతకబోము. ఉన్నప్పుడే అందరి చేత మంచివారనిపించుకొని పోవాలి కానీ ఇలాంటి విపరీత బుద్ధి వల్ల ఫలమేముంది?" అంది. దానికి జింక " ఈ వాదులాటలెందుకు? మనమందరం కలిసి ఒకచోటే ఉంటూ మంచి మాటలతో సుఖంగా కాలక్షేపం చేద్దాం. వీడికి వీడు స్నేహితుడు, వీడికి వీడు శత్రువు అని నియమేమీ లేదు కదా! మన ప్రవర్తనతోనే మిత్రులు, శత్రువులు ఏర్పడుతున్నారు "

అనగా కాకి సరే అలాగే కానివ్వమంది.

తరువాత జింక, కాకి, నక్కలు చాలా స్నేహంగా ఆ వనంలో నివసించసాగాయి. ఇలా కొంతకాలం జరిగిన తర్వాత ఒకరోజు నక్క జింకతో " ఈ వనంలో ఒకచోట నిండు పైరు గల పొలం ఈరోజు చూశాను. నీవు నాతో రా. నీకు నేను ఆ పొలం చూపిస్తాను" అని జింకను నక్క వెంటబెట్టుకొని వెళ్లి పొలం చూపించింది. తర్వాత ప్రతిరోజు జింక అక్కడకు వెళ్లి పైరు మేయసాగింది. ఒకరోజు పొలం యజమాని చూసి ఈ జింక పైరంతా తినేస్తుంది, దీనిని బ్రతకనివ్వకూడదని ఆలోచించి పొలంలో రహస్యంగా వల పన్ని ఇంటికి వెళ్లాడు. ఎప్పటిలాగానే తర్వాతిరోజు పొలంలో మేయటానికి దిగిన జింక వలలో చిక్కుకుంది. జింక ఎంతో బాధపడుతూ "యమపాశం లాంటి ఈ వలలో చిక్కుకున్నాను. ఇప్పుడు నన్ను ఎవరు రక్షిస్తారు? నా ప్రియమిత్రుడైన నక్క వస్తే నన్ను ఈ ఆపద నుంచి రక్షించగలదు" అనుకుంది.

అంతలోనే నక్క అక్కడకు వచ్చి " ఇన్ని రోజులకు నా ప్రయత్నం ఫలించింది. పొలం యజమాని ఈరోజు దీనిని చంపక మానడు. దీని రక్తమాంసాలతో కావలసినన్ని ఎముకలు దొరుకుతాయి, ఈరోజు నాకు పండగే" అని మనసులో సంతోషిస్తూ జింక దగ్గరకు వెళ్లింది.

జింక నక్కను చూసి ఇంక భయంలేదనుకుంటూ త్వరగా వచ్చి వల కొరికి నన్ను కాపాడమని అడిగింది. దానికా నక్క దగ్గరకు వెళ్లినట్లు వెళ్లి ఆ వల చూసి "ఈ వల సన్నని నరాలతో చేసింది. ఈరోజు ఆదివారం. నరాలను నా పళ్లతో ఎలా తాకగలను, అది తప్ప నువ్వు ఏ పని చెప్పినా చేస్తాను, వేరుగా భావించకు" అని అంది. సాయంకాలమైనా తన స్నేహితుడైన జింక ఇంకా ఇంటికి రాలేదేమా అని అంతా వెదుకుతూ కాకి ఆ పొలం దగ్గరకు వచ్చి జింకను చూచి ఇదేమి అని అడిగింది. దానికా జింక "స్నేహితుడు చెప్పిన మంచిమాట వినని దానికి ఫలితమిది" అంది. ఆ నక్క ఏది అని కాకి అడుగగా నా మాంసం తినటానికి ఇక్కడే ఎక్కడో కాచుకొని ఉండి ఉంటుందని జింక చెప్పింది. దానికా కాకి " నేను ముందే చెప్పాను, నా మాట నువ్వు వినలేదు. ఇతరులకు నేను హాని చేయను కదా, నాకు ఎవరూ హాని చేయరని అనుకోకూడదు. మంచివారికైనా చెడ్డవారి వలన భయం కలుగుతుంది. పోయేకాలం సమీపించినవారు మిత్రుల మాటలు వినరని పెద్దలు చెబుతారు. ఎదురుగా పొగుడుతూ, వెనకాల చెడు చేసేవాడు పైకి పాల కుండ లాగా కనిపించే విషపు కుండ. అలాంటి వారి స్నేహం వెంటనే మానుకోవాలి" అంది. జింక నిట్టూరుస్తూ " మంచివారి స్నేహం వలన అన్ని శుభాలు కలిగినట్లుగానే చెడ్డవారి స్నేహం వలన అన్ని అనర్థాలు కలుగుతాయి.



ఆ జిత్తులమారి నక్క తేనెమాటలకు మోసపోయాను. నాలిక తీపి, లోపల విషమని తెలుసుకోలేక పోయాను" అని అంటుండగానే దూరంగా పొలంకాపు రావటం కాకి చూసింది.

"స్నేహితుడా! ఇప్పుడు తగిన ఉపాయం ఆలోచించకుండా ఆలశ్యం చేయకూడదు. పొలంకాపు కర్ర పట్టుకొని యముడిలా వస్తున్నాడు. నాకొక ఉపాయం తోస్తుంది జాగ్రత్తగా విను. నువ్వు ఊపిరి బిగబట్టి కడుపు ఉబ్బించి, నాలుగు కాళ్లు చాచుకొని బిర్రబిగిసి చచ్చినట్లు పడి ఉండు. నేను నీ పైకి ఎక్కి ముక్కుతో నీ కళ్లను పొడుస్తున్నట్లు కూర్చుంటాను. నేను సమయం చూసి కూస్తాను. కూయగానే పారిపో" అని కాకి జింకకు ఉపాయం చెప్పింది. జింక కాకి చెప్పినట్లే చేసింది. పొలంకాపు దగ్గరకు వచ్చి జింక చచ్చిందనుకొని వలను వదిలించగానే కాకి కూసింది. అది విని జింక వెంటనే లేచి వేగంగా పరుగెత్తింది. " ఆహా! ఇది ఎంతటి మాయలమారి జింక! నన్ను మోసగించింది" అనుకుంటూ చేతిలోని కర్రను పొలంకాపు విసిరివేశాడు. దైవికంగా ఆ కర్ర నక్కకు తగిలి నక్క చచ్చింది. నక్క ఆలోచించింది ఒకటి, జరిగింది మరొకటి. కాబట్టి ఇతరులకు హాని చెయ్యాలనుకొనేవారు తామే చెడిపోతారు.

**-ఆచార్య ఇరపని మాధవి**

### బాల గేయం

## బుర్రుపిట్ట




బుర్రుపిట్ట బుర్రుపిట్ట తుర్రుమన్నది

పడమటింటి కాపురము చేయనన్నది

అత్తతెచ్చిన కొత్తచీర కట్టనన్నది

మామతెచ్చిన మల్లెపూలు ముడువనన్నది

మొగునిచేత మొట్టికాయ తింటానన్నది

# రాము - రోబో







ఒక రోజు రాము రోబో తో కలసి స్కూల్ నుండి వస్తుండగా , ఒక ఆగంతకుడు కారులో ఒక పిల్లని కిడ్నాప్ చేసి తీసుకెళ్లటం చూసారు .ఎలాగైనా ఆ పిల్లను ఆగంతుకుడి నుండి రక్షించాలని రాము రోబో తో కలసి కారు వెంట పడ్డాడు .

# రోబో కథలు



కారు ఈనో మలుపులు తిరుగుతూ చాల దూరం వెళ్ళింది . రాము కుడా రోబోతో కలసి పరిగెత్తి ఒక పాడుబడిన ఇంటికి చేరుకున్నాడు .అక్కడ పిల్లలు ఆడుకునే బొమ్మను చూసి , అక్కడే ఎక్కడో ఆగంతుకుడు ఉన్నాడని గ్రహించాడు

వెంటనే పోలీసులకు ఆ విషయం తెలియ చెప్పి తను , రాబోతో కలసి ఆ ఇంటిలోకి వెళ్లి ఆగంతకుడి ని గుర్తు పట్టి , రోబోను అతన్ని బంధించమని ఆదేశించాడు






వెంటనే అక్కడికి పోలీసులు చేరుకోవటం తో ,ఆగంతుకుడి ని వాళ్ళు అరెస్ట్ చేసారు .

రాము సాహసానికి అందరు మెచ్చుకున్నారు



# విక్రమార్క భేతాళ కథలు






## బలరాముడు

పట్టువదలని విక్రమార్కుడు మరలా స్మశానం చేరుకుని చెట్టుపైన ఉన్న బేతాళుని బంధించి తనభుజంపైన చేర్చుకుని మౌనంగా నడవసాగాడు.

శవాన్ని ఆవహించిఉన్నబేతాళుడు "భళా విక్రమార్క నీపట్టుదల మెచ్చదగినది. నాకు బలరాముడు గురించి తెలుసుకోవాలనిఉన్నది సకలకళావల్లభుడవైన నీవు నాకు తెలియజేయి తెలిసిచెప్పకపోయావో మరణిస్తావు "అన్నాడు.

" బేతాళా శర్యాతికి "ఉత్తానబర్హి" "అనర్తుడు" "బూరిషేణుడు"అనే ముగ్గురుకుమారులు."సుకన్య"అనే కుమార్తే కలరు. సుకన్యను "చ్యవనముని" వివాహంచేసుకున్నాడు. అనవర్తునికి రైవతుడు జన్మించాడు. మహాపరాక్రమవంతుడు అయిన యితను "కుశస్థలి" అనే సుందర నగరాన్ని నిర్మించి పాలించసాగాడు. యితనికి "కుక్కుద్మి"వంటి కుమారులతోపాటు "రేవతి"అనే కుమార్తేకలిగారు.

అందాల ,సుగుణాలరాశి అయిన రేవతికి వివాహంచేయదలచిన రైవతుడు బ్రహ్మలోకం వెళ్ళి తనకుమార్తేకు తగిన వరుని సూచించమని బ్రహ్మదేవుని వేడుకున్నాడు."నాయనా భూలోకంలో వసుదేవుని కుమారుడు కారణజన్ముడు అయిన "బలరామునికి యిచ్చివివాహం జరిపించు.యితనికి "సంకర్షణుడు"

# భేతాళ కథలు



"తాలకేతుడు" నీలాంబరుడు" "హోలాయుధుడు" వంటి పలు పేర్లుకలవు,యితనికి "సారణుడు" "దుర్మదుడు" "విపులుడు" అనే సోదరులు కూడాకలరు ,శుభం వెళ్ళిరా" అనిఆశీర్వదించాడు. రేవతిని బలరామునితో వివాహం జరిపించి,రాజ్యభారం కుమారులకు అప్పగించి బదరికా వనంలో తపస్సుకై వెళ్ళాడు రైవతుడు.

రేవతి బలరాములకు "శశిరేఖా" అనే కుమార్తె జన్మించింది ఆమెను తనవద్ద గదాయుద్ధం అభ్యసించే తన ప్రియశిష్యుడు దుర్యోధనుని కుమారుడు అయిన లక్ష్మణకుమారునికి యిచ్చి వివాహం జరిపించాలని సంకల్పించాడు బలరాముడు. శ్రీకృష్ణుని జోక్యంతో ఘటోత్కచుని సహకారంతో తను ప్రేమించిన అభిమన్యుని వివాహంచేసుకుంటుంది శశిరేఖ .

సుగ్రీవుని మంత్రులు మైంద,ద్వివిదులు,యిందులో ద్వివిధుడు నరకాసురుని మిత్రుడు.ఓకసారి రైవతపరిసరప్రాంతలలో ప్రవేసించిన ద్వివిదుడు బలరాముని చేతిలో మరణించాడు.జాంబవతి శ్రీకృష్ణుల సంతతిలోని "సాంబుడు" విహారయాత్రచేస్తూ హస్తినాపురంచేరి దుర్యోధనునికుమార్తె "లక్షణ"ను తనరథం ఎక్కించుకు రాసాగాడు. ఈవార్తతెలిసిన దుర్యోధన,కర్ణ,శకుని,శల్య,భూరిశ్రవులు సాంబుని బంధించారు.ఈవిషయంవిన్న బలరాముడు తనబలగాలతో హస్తినచేరి నగరంవెలుపల విడిదిచేసి "ఉద్దవుని"దూతగా దుర్యోధనుని వద్దకు పంపాడు.

యుద్ధానికే కౌరవులు కాలుదువ్వడంతో తన ముసలంతో హస్తినాపురాన్ని పెకళించి సముద్రంలో కలుప ప్రయత్నించాడు బలరాముడు.భయపడిన దుర్యోధనుడు క్షమాపణలుచెప్పుకుని లక్షణ-సాంబుల వివాహం జరిపించాడు.

కురుక్షేత్రసంగ్రామంలో పాల్గొనడం ఇష్టంలేని బలరాముడు తీర్థయాత్రలకు తరలి వెళ్ళాడు. యదువంశ వినాశనం జరిగేసమయంలో ఏకలవ్యుడితో పోరాడుతూ యిరువురు నీటి ప్రవాహంలో తరలివెళ్ళిపోయారు " అన్నాడు విక్రమార్కుడు.

అతనికి మౌనభగంకావడంతో శవంతోసహ మాయమైన బేతాళుడు మరలా చెట్టుపైకిచేరాడు.

పట్టువదలని విక్రమార్కుడు బేతాళునికై మరలా వెనుతిరిగాడు.

★★★★



# ఉన్నదే సరిపోతుంది

పూర్వం బొప్పడాంఅగ్రహారం  పరిసర ప్రాంతంలో దట్టమైన అడవులుండేవి. ఆ అడవుల్లో ఎన్నో జంతువులు మరెన్నో పక్షులు జీవిస్తూ ఉండేవి. ఆ జంతువుల్లో చంటి అను పేరు గల కోతి ఒకటి ఉండేది.

చంటి చాలా మంచిది. మంచి మనసు కలది. ఇతరులకు సహాయం చేసేది. పరుల మంచి చెడుల్లో, కష్ట సుఖాల్లో పాలు పెంచుకునేది. చంటి తో స్నేహం చేసిన జంతువుల్లో మంచి లక్షణాలు పెరుగు తుండేవి.

ఇన్ని మంచి లక్షణాలున్న చంటిలో ఆత్మ న్యూనత భావం ఉండేది. తను ఇతర జంతుల కంటే తక్కువని,తనలో ఏదో లోపం ఉందని భావించేది. లోలోపల భయ పడుతుంది.

చంటి ఆత్మ న్యూనత ను మిగిలిన జంతువులు పసికట్టి ఎన్నో మంచి విషయాలు చెప్పాయి. చంటిలో ఉన్న గొప్ప విషయాలు తరచూ గుర్తు చేసేవి. చంటి కొమ్మ మీద నుండి కొమ్మ మీదకు అలవోకగా దూకగలదని, ఇతరులకు చెడు తలపెట్టక ఎల్లప్పుడూ మంచే చేసే మంచి మనసు ఇతరులకు ఉండదని మిగిలిన జాతువులు చెప్పాయి. చంటి తన ఆహారం తానే సంపాదించు కుంటుందని, తన పిల్లలను చక్కగా సాకు తుందని చెప్పాయి. చంటి కీ మానవులంతా కోతి నుండి పుట్టామని గొప్పగా చెప్పుకుంటారు.

ఈ అదృష్టం మన అడవిలో మిగిలిన జీవులకు లేదని గుర్తు చేశాయి. మానవులు కోతితో రక రకాల విన్యాసాలు చేయించి నవ్వు కొని దైనందిన జీవితంలో మానసిక ఒత్తిడిని తగ్గించుకుంటారని చెప్పాయి. ఆ మాటకొస్తే అడవిల్లో మమ్మలిని కూడా చంటి హాయిగా నవ్వించగలవని చెప్పాయి. కొంత మందిమానవులకు నీ కోతి విన్యాసాలాతోనే బతుకు తెరువు పొందుతారని చెప్పాయి.

మన అడవిలో నీ లాగ చెట్టు నుండి చెట్టుకు దూకుతూ వ్యాయామం చేసి ఆరోగ్యం కాపాడుకునే జంతువులు లేవని చెప్పాయి. ఈ హితబోధ చంటికీ ఎన్నో సార్లు చేశాయి. చంటి మిగిలిన జంతువులు మంచి మాటలు విని ఆత్మ

# కథ



విశ్వాసం పొందేది. జంతువులు చెప్పిన మంచి మాటలు, ఆ ఆత్మ విశ్వాసం ఒక రోజే పని చేసేది. తరువాత రోజు షరా మామూలే.ఇలా ఎన్నో సార్లు జరిగింది.

ఒక సారి చంటి కొన్ని రోజులు పాటు తీవ్ర ఆత్మ నూన్యతకు లోనైంది. తినడం మానేసింది. అందరితో కలివిడిగా వు ఉండడం మానేసిసింది. మానసిక ఆరోగ్యం పాడైంది. మనిషి చిక్కి శల్యమైంది. అడవిలోని తోటి జంతువులు చంటిని మృగ రాజు సింహం దగ్గరకు తీసుకెళ్లాయి.

చంటిని వెంట బెట్టుకొచ్చిన జంతువులతో విషయం ఏమిటంది. చంటి నేస్తాలైన తోటి జంతువులు చంటి ఆత్మ నూన్యతను గురుంచి చెప్పాయి. చంటికి ఉన్న గొప్పతనం గురుంచి కూడా చెప్పాయి. ఒక్క మాటలో జంతువులన్నీ "అన్నీ ఉన్నా అల్లుడి నోటిలో శని "అని తెల్చేశాయి. అన్నీ విన్న సింహం తరువాత రోజు సాయంకాలం చంటిని తీసుకుని రమ్మంది.

జంతువులన్నీ సరేనంటూ ఇళ్లకు బయలుదేరాయి.

తరువాత రోజు తన దగ్గరకు వచ్చిన జంతువులను సింహం తిన్నగా నెమలి ఉన్న చోటికి తీసుకువెళ్ళింది. వీరు వెళ్లే సమయానికి నెమలి ఒళ్ళు మరచి పురి విప్పి నాట్యం చేస్తోంది తన్మయత్వంతో. సింహం చెప్పింది. నెమలికి అందంచందాలున్నాయి. మంచి నీలం రంగు ఉంది.కాళ్ళున్నాయి. కళ్ళున్నాయి. మేడ దగ్గర అందమైన నల్లని రంగుంది. భయంకరమైన విషసర్పాలను చంపగలదు. రెక్కలున్నాయి. కానీ........నీలా ఎగురలేదు. ఇన్ని మంచి గుణాలు ఇచ్చిన దేవుడు నెమలికి ఒక లోపం.... ఎగురలేకపోవడమనే లోపం పెట్టాడు.

దేవుడు అందరికీ అన్నీ ఇవ్వడు. ఉన్న దానితోనే సరి పెట్టుకోవాలి. తృప్తి గా జీవించాలి. తన్మయత్వంతో బతుకు నడపాలి. దేవుడిచ్చిన వరం లాంటి జీవితాన్ని లేని పోనీ భయాలు, అపోహలతో సమయం వృధా చేసుకోకూడదు. జీవితం కాలం చాలా చిన్నది. జీవితాన్ని జీవించాలి. తప్ప గడపకూడదు. రోజులు దొర్లించరాదు.

సింహం చెప్పిన మాటలు కోతి కీ వెయ్యి ఏనుగుల బలాన్నిచ్చాయి. కోతి వ్యవహారా శైలిలో స్పష్ట మైన మార్పొచ్చింది. కోతిలో ఆత్మ నూన్యత పోయి ఆత్మ విశ్వాసం వచ్చింది. కోతి సంతోషంగా జీవించడం నేర్చుకుంది. కోతిలోనిశాశ్వతమార్పుకు అడవిలోని జంతివులన్నీ ఆనందించాయి.

**-రాళ్లబండి సంగం నాయుడు**

# చూపించాల్సిన సినిమా

ఇవాల్టి రోజున ఎటువంటి సినిమాలు వస్తున్నాయో అందరికి తెలిసిందే , వాటి వాటిని చూసి పిల్లలు ఏమి నేర్చుకుంటున్నారో కూడా అందరికి తెలుసు . సినిమా చెడ్డది కాదు .మంచి సినిమా పిల్లలకు చూపిస్తే దానివల్ల ఎంతో ప్రయోజనం కుడా ఉంటుంది . అందుకే ఇక్కడ మంచి సినిమాలను పరిచయం చేస్తున్నాము .

. 1970 లో బాపూ దర్శకత్వంలో వచ్చిన సినిమా "బాలరాజు కథ". 1971లో ఉత్తమ జాతీయ తెలుగు చిత్రం పురస్కారాన్ని అందుకుంది. 'ఏ.పి.నాగరాజన్' గారి కథకు, 'ముళ్ళపూడి' మాటలు రాసారు. ఈ సినిమా బాలల చిత్రమనిపించినా, పెద్దవారిని కూడా ఆకట్టుకునే చిత్రమిది. ఇప్పటి పిల్లలకూ చూపిస్తే కూడా ఎంతో ఆసక్తికరంగా చూస్తారీ సినిమాని అనిపిస్తుంది చూసినప్పుడల్లా.

బాలరాజుగా మాస్టర్ ప్రభాకర్, అతని చిట్టిచెల్లిగా బేబీ సుమతి ఉత్సాహవంతంగా నటించారు. మిగతా పాత్రల్లో నాగభూషణం, అల్లు రామలింగయ్య, సూర్యాకాంతం, మిక్కిలినేని, హేమలత, ధూళిపాళ, పుష్పకుమారి మొదలైనవారు నటించారు. ఏనిమేషన్ తో రూపొందించిన సినిమా టైటిల్స్ ఓ ప్రత్యేక ఆకర్షణ. పిల్లల సినిమా కాబట్టి లా తీసారేమో కానీ మొత్తం సినిమా కథంతా క్లుప్తంగా ఈ టైటిల్స్ లోనే మనకు చూపెడతారు బాపూ. ఆరుద్ర, కొసరాజు రాసిన పాటలకు కె.వి. మహదేవన్ సంగీతాన్ని అందించారు. ఈ చిత్రాన్ని మ్యూజికల్ హిట్ అనవచ్చు. మొత్తం ఆరు పాటలూ ఎంతో పాపులర్ అయ్యాయి. అన్ని పాటలు వినడానికీ, చూడటానికీ కూడా భలే సరదాగా ఉంటాయి.

కథలోకి వస్తే, బాలరాజు అనే కుర్రవాడు "మహా బలిపురం "లో టురిస్ట్ గైడ్ ఆ ఉంటూ కుటుంబాన్ని పోషిస్తూ ఉంటాడు. అనారోగ్యంతో తల్లి చనిపోతే మిగిలిన ఒకేఒక తోడైన చెల్లెల్లితో మేనమామ ఇంట్లో ఉంటుంటాడు. మేనమామ కుటుంబానికి కూడా అతని సంపాదనే ఆధారం. మావయ్య పిల్లలు ముగ్గురు, వీళ్ళిద్దరూ.. మొత్తం అయిదుగురూ అన్యోన్యంగా ఉంటుంటారు. బాలరాజు ఉత్సాహం, తెలివితేటలు, చురుకుదనం ఊరు చూట్టానికి వచ్చిన టూరిస్టులందరినీ ఆకట్టుకుంటుంటాయి.

ఒకరోజు ఒక ధనిక వ్యాపారవేత్త భార్యతో మహాబలిపురం వస్తాడు. సంతానం లేని ఆ జంట బాలరాజునీ, అతని చెల్లిని చూసి ముచ్చటపడి వెంట తీశుకువెళ్ళి దత్తత చేసుకోవాలనుకుంటారు. రాజు మేనమామ ధనికుడితో బేరం కూడా కుదుర్చుకుంటాడు. కానీ అనుకోకుండా ఒక




అవాంతరం ఎదురౌతుంది.

ధనికుడి ఫ్యాక్టరీలో అగ్నిప్రమాదం జరిగిందని, నష్టం వచ్చిందని తెలిసి పిల్లల అదృష్టంపై అతనికి అనుమానం వ్యక్తపరుస్తాడు. దంపతుల వాగ్వివాదం విన్న బాలరాజు చెల్లెలితో కలిసి వాళ్ల గెస్ట్ హౌస్ నుండి వెళ్ళోతాడు కానీ తాము దురదృష్టవంతులమన్న మాట ఆ పిల్లవాడి మనసుని గాయపరుస్తుంది. చిత్రం మొదట్లో గురువుగారు చెప్పిన 'సప్త సూత్ర శాస్త్రం'లో మొదటి వాక్యం నిజమైందని అనుకుంటాడు బాలరాజు. 'సప్త సూత్ర శాస్త్రం' అంటే ఏడు నీతులు. ఈ ఏడు నీతులూ ఇటీవలే బయటపడ్డాయి. ఇవన్నీ ఎప్పుడో అప్పుడు అందరికీ జీవితంలో అనుభవమౌతాయి అని ఇలా రాతిపై చెక్కించి ఉంచాను అని చెప్తాడు గురువుగారు. అవేమిటంటే –

★ ఆశ కొలదిగ పెరుగు అవనిలో నిరాశ (ఎంత ఎక్కువ ఆశ పడితే అంత ఎక్కువగా నిరాశ కలిగి బాధ పడతావు)

★ ఒక్క వేలు జూపి ఒరులను నిందించ, వెక్కిరించు




నిన్ను మూడు వేళ్ళు (ఒకరి తప్పును ఎత్తిచూపేముందు నీ తప్పులు మూడుంటాయని తెలుసుకో)

★ తెలుపు క్షీరము కాదు నలుపు నీరము కాదు. ( తెల్లనివన్ని పాలు కాదు, నల్లనివన్నీ నీళ్ళు కాదు)

★ చెడ్డవారలకెపుడు చేదోడు కావలదు. (చెడ్డవారికి సహకరించకూడదు)

★ అలయు మీరిన వేళ అమృతము విషమగును. (మితిమీరిపోతే ఎంత ఇష్టమైనదైనా వెగటౌతుంది)

★ తాడు పామవగలదు, పాము తాడవగలదు (తొందర పడి దేన్ని నమ్మకూడదు)

★ కలసివచ్చిననాడు కడుపేద రాజగును.

రకరకాల సంఘటనల ద్వారా ఈ ఏడు సూత్రాలూ బాలరాజుకి ఏ విధంగా అనుభవంలోకి వచ్చాయి? చివరికి బాలరాజు కథ ఏమైంది? అన్నది మిగిలిన సినిమా

★★★.



# వండర్ కిడ్స్

నిండా రెండేళ్లు కూడా లేని ఈ బుడతడు అద్భుత మేధాశక్తితో అందర్నీ ఆశ్చర్యపరుస్తున్నాడు. 70మంది బంధువులను పేరుతో సహా గుర్తించి తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో స్థానం సంపాదించా డు.

ఈ బాలమేధావి పేరు తీక్షణ్‌సా యి. ఎన్టీఆర్ జిల్లా వాసవీ సేవాసమితి యువజన విభాగం అధ్యక్షుడు కుంచపర్తి సాయిరాం, లక్ష్మీ భవానీల కుమారుడు. వయ స్సు ఒక సంవత్సరం 9 నెలలు. ఇతడు తల్లిదండ్రులు, తాతయ్య, అమ్మమ్మ, నానమ్మలనే కాదు, 70 మంది బంధువుల పేర్లు చెప్పి గుర్తిస్తున్నాడు. మధిరలో ఆదివారం జరిగిన ఓ కార్యక్రమంలో తీక్షణ్‌సాయికి తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అవార్డు అందజేశారు. జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య తీక్షణ్‌సాయికి అభినందనలు తెలిపారు.

★★

# రాక్షసి త్రిజట కథ



త్రిజట

త్రిజట రామాయణంలో రావణుని లంకలో సీతాదేవికి అండగా నిలిచిన దయగల రాక్షస స్త్రీ. ఆమె విభీషణుని కుమార్తె. రాక్షస వంశంలో పుట్టినా, ఆమె ధర్మపరాయణురాలు ,సీతాదేవి యోగక్షేమాలు చూసుకున్నది. సీతను రావణుడు బంధించినప్పుడు, ఆమెకు ధైర్యం చెబుతూ, రాముని విజయానికి సంబంధించిన స్వప్నాన్ని వివరించి సీతకు ఆశ కల్పించింది

త్రిజట, "సీతను తినెయ్యకండట్లా, కావలిస్తే నన్ను తినండి. నా కొక భయంకరమైన కల వచ్చింది," అన్నది. రాక్షస స్త్రీలు ఈ మాటకు భయపడి, దాని చుట్టూ మూగి ఏం కల వచ్చిందని త్రిజట నడిగారు. త్రిజట ఇలా చెప్పింది. "రాముడు తెల్లటి పూల మాలలు వేసుకుని, తెల్ల బట్టలు కట్టుకుని, దంతంతో చేసిన పల్లకీలో ఎక్కి, లక్ష్మణుడితో సహా, వెయ్యి హంసలు మోస్తుండగా ఆకాశ మార్గాన లంకకు వచ్చాడట. ఈ సీత తెల్లని చీర కట్టుకుని, సముద్రం మధ్య ఉండే శ్వేతపర్వతం మీద ఉన్నట్టు నాకు కలలో కనిపించింది. రామలక్ష్మణులు నాలుగు దంతాలు గల పెద్ద ఏనుగు నెక్కి లంకలో సంచరించటం కనిపించింది. ఆ రామ లక్ష్మణులు సీతను సమీపించారు. రాముడెక్కిన ఏనుగు శ్వేతపర్వత శిఖరంపైగా ఉంటే సీత దానిపైకి ఎక్కింది. తరువాత, రాముడి తొడపైన కూర్చున్న సీత లేచి, చేతులతో సూర్య చంద్రులను పట్టుకుంటున్నట్టు కనిపించింది.

ఆ తరువాత రాముడు ఎనిమిది తెల్ల యెద్దులు లాగే రథం మీద సీతతో ఇక్కడికి రావటం చూశాను. సీతా రామ లక్ష్మణులు పుష్పక విమాన మెక్కి ఉత్తరంగా వెళ్ళటం నాకు కనిపించింది.

ఇక రావణుడు గన్నేరు పూల మాలలు ధరించి, ఒళ్ళంతా నూనె పూసుకుని, ఎఱ్ఱ బట్ట కట్టుకుని, తాగిన మత్తులో నేలపైన పడి ఉండటం కనిపించింది. ఇంకోసారి రావణుడు పుష్పక విమానం నుంచి కిందపడి, నున్నని, జుట్టులేని తలతో, నల్లని బట్టలు కట్టుకున్న ఆడది ఈడుస్తున్నట్టు కనిపించాడు. మరొకసారి రావణుడు ఎఱ్ఱపూలమాలలూ, రక్తచందనమూ ధరించి, నూనెతాగుతూ, నవ్వుతూ, నాట్యం చేస్తూ, మతిపోయిన గాడిదలు పూన్చిన రథంపైన పోతూ కనిపించాడు. ఒకసారి రావణుడు గాడిద నెక్కి దక్షణంగా పోతూ, దాని మీద నుంచి తల్ల కిందులుగా నేలమీద పడటం చూశాను. అక్కడి నుంచి లేచి అతను నోటికి వచ్చినట్టు దుర్భాషలాడుతూ ఒక బురద గుంటలో పడి మునిగి పోయాడు. కుంభకర్ణుడు కూడా ఇలాటి స్థితిలోనే కనిపించాడు. రావణుడి కొడుకులు శరీరంపై నూనె పోసుకోవటం కనిపించింది. రావణుడు పందినీ, ఇంద్రజిత్తు మొసలిని, కుంభ కర్ణుడు ఒంటెనూ ఎక్కి దక్షిణంగా పోవటం చూశాను. గోపురాలూ, తోరణాలూ విరిగి పడిపోయిన లంక సముద్రంలో మునగటం కనిపించింది. రాముడి దూత అయిన ఒక కోతి లంకను తగలబెట్టాడట. అందుచేత మీ అఘాయిత్యం చాలించి సీతతో మంచిగా ఉండండి, లంకకు చేటు రానున్నది.''అని వారిని వారిస్తుంది

శ్రీరాముడు , రాక్షసుడైన రావణుడి మధ్య జరిగిన యుద్ధ క్షేత్రాన్ని పరిశీలించడానికి త్రిజట సీతతో పాటు వెళుతుంది. సీత తన భర్తను అపస్మారక స్థితిలో చూసి, అతను చనిపోయాడని భావించినప్పుడు, త్రిజట శ్రీరాముడు క్షేమంగా ఉన్నాడని ఆమెకు భరోసా ఇస్తుంది.

★★★





# శంభాజీ

శంభాజీ 1657 మే 14న పురందర్ కోటలో జన్మించారు. ఛత్రపతి సంభాజీ మహారాజ్, ఛత్రపతి శివాజీ మహారాజ్ గారి కుమారుడు. ఆయన తల్లి పేరు సైబాయి, ఆమె 1659లో మరణించారు. ఆ తర్వాత ఆయనను ఆయన అమ్మమ్మ జిజాబాయి పెంచారు. ఆయన సంస్కృతం, మరాఠీ, హిందీ వంటి అనేక భాషలలో మంచి విద్యావంతుడు.

తొమ్మిదేళ్ల వయసులో, పురందర్ ఒప్పందానికి తన తండ్రి కట్టుబడి ఉండేలా హామీ ఇవ్వడానికి, సంభాజీని మొఘల్ సామ్రాజ్యం రాజకీయ బందీగా పట్టుకుంది . తరువాత అతను తన తండ్రితో కలిసి ఆగ్రాకు వెళ్ళాడు, అక్కడ మొఘల్ చక్రవర్తి ఔరంగజేబు వారిద్దరినీ గృహనిర్బంధంలో ఉంచాడు ; ఆ తర్వాత వారు తప్పించుకున్నారు. ఆ తర్వాత అతను మొఘల్ సామ్రాజ్యంలో చేరి, తన తండ్రికి వ్యతిరేకంగా జరిగిన భూపాల్‌గఢ్ యుద్ధంలో దిలేర్ ఖాన్ కింద పనిచేశాడు . తన తండ్రి మరణానంతరం అతను సింహాసనాన్ని అధిష్టించాడు, అతని పాలన ఎక్కువగా మరాఠాలు మరియు మొఘల్ సామ్రాజ్యం మధ్య జరుగుతున్న యుద్ధాలతో పాటు, జంజీరా సిద్ధి , మైసూరు వడియార్లు మరియు గోవాలోని పోర్చుగీస్ సామ్రాజ్యం వంటి ఇతర పొరుగు శక్తులచే ప్రభావితమైంది . మరాఠాలు మరియు మొఘలుల మధ్య జరిగిన పురందర్ సంధి (1665) ప్రకారం, సంభాజీకి తొమ్మిదేళ్ల వయసు ఉన్నప్పుడు, అతన్ని అంబర్ రాజా జై సింగ్ వద్దకు రాజకీయ బందీగా పంపారు. మొఘలుల వద్ద ఉన్న సమయంలో, అతనికి మన్సబ్దార్ హోదా ఇవ్వబడింది. 1666లో తన తండ్రి శివాజీతో కలిసి మొఘల్ చెర నుండి తప్పించుకోగలిగాడు.

1666 మరియు 1668 మధ్య కాలంలో, యువరాజు ముఅజ్జం ఒత్తిడి చేయడంతో, మొఘల్ సామ్రాజ్యం తరపున శివాజీ స్వీకరించిన 'రాజా' బిరుదును ఔరంగజేబు మొదట నిరాకరించినప్పటికీ, తరువాత అధికారికంగా గుర్తించాడు . యువరాజు ముఅజ్జం, శివాజీ మరియు సంభాజీల స్నేహాన్ని ఔరంగజేబు చాలా అనుమానంతో చూశాడు. ముఅజ్జం మధ్యవర్తిత్వంతో, సంభాజీకి 5,000 అశ్వికదళంతో కూడిన మొఘల్ మన్సబ్దార్ హోదా కూడా పునరుద్ధరించబడింది. అప్పుడు శివాజీ, సంభాజీని సేనాపతి ప్రతాపరావు గుజర్‌తో కలిసి , దిలేర్ ఖాన్‌ను తన డిప్యూటీగా నియమించుకుని ఔరంగాబాద్‌లో మొఘల్ వైస్రాయ్‌గా ఉన్న యువరాజు ముఅజ్జం కింద

# ధారావాహిక

సేవ చేయడానికి పంపాడు. సంభాజీ 1667 నవంబర్ 4న ఔరంగాబాద్‌లో యువరాజు ముఅజ్జంను సందర్శించాడు, ఆ తర్వాత ఆదాయ వసూలు నెపంతో అతనికి బేరార్‌లోని భూభాగంపై హక్కులు మంజూరు చేయబడ్డాయి . కొద్దికాలం పాటు అక్కడ ఉన్న తరువాత, సంభాజీ రాజ్‌గడ్‌కు తిరిగి వెళ్ళగా, మరాఠా ప్రతినిధి అధికారులు ఔరంగాబాద్‌లోనే ఉండిపోయారు. ఈ కాలంలో, సంభాజీ నాయకత్వంలోని మరాఠాలు, ముఅజ్జం నాయకత్వంలోని మొఘలులతో కలిసి బీజాపూర్ సుల్తానేట్‌కు వ్యతిరేకంగా పోరాడారు.

సంభాజీ రాజకీయ పొత్తు కారణంగా జీవూబాయిని వివాహం చేసుకున్నాడు మరియు మరాఠా ఆచారం ప్రకారం, ఆమె యెసుబాయి అనే పేరును స్వీకరించింది. జీవూబాయి , తన పూర్వ అధిపతి అయిన దేశ్‌ముఖ్ సూర్యాజీ సర్వే ఓటమి తరువాత శివాజీ సేవలో చేరిన పిలాజీ షిర్కే కుమార్తె . ఈ వివాహం ద్వారా శివాజీకి కొంకణ్ తీరప్రాంతంపై అధికారం లభించింది. యెసుబాయికి ఇద్దరు పిల్లలు, కుమార్తె భవానీ బాయి మరియు తరువాత షాహు అనే కుమారుడు , ఇతను తరువాత మరాఠా రాజ్యానికి ఛత్రపతి అయ్యాడు. మాసిర్-ఇ-ఆలంఘిరి ప్రకారం , సంభాజీ మరియు అతని సోదరుడు రాజారాం కుమార్తెలు మొఘల్ ప్రభువులను వివాహం చేసుకున్నారు.

శివాజీ తన తర్వాత సంభాజీ సింహాసనాన్ని అధిష్టించడం ఇష్టపడలేదు. ఈ లక్ష్యంతో, అతను తన రాజ్యాన్ని తన ఇద్దరు కుమారుల మధ్య విభజించడానికి ఒక ప్రతిపాదనను రూపొందించాడు. దీని ప్రకారం, సంభాజీకి కొత్తగా స్వాధీనం చేసుకున్న కర్ణాటక మరియు తీరప్రాంత జింజీ ప్రాంతాలు లభించగా, రాజా రామ్‌కు మహారాష్ట్రలోని ప్రధాన భూభాగాలు ఇవ్వబడ్డాయి. జాదునాథ్ సర్కార్ ప్రకారం, దీనితో మనస్తాపం చెందిన సంభాజీ, తనతో చేరితే మొఘల్ మద్దతుతో తన హక్కును తిరిగి పొందుతానని వాగ్దానం చేస్తూ దిలేర్ ఖాన్ రాసిన లేఖల తరువాత, తన తండ్రికి వ్యతిరేకంగా దిలేర్ ఖాన్‌తో అసమ్మతిలో చేరాడని చెబుతారు. అయితే, దిలేర్ ఖాన్ యొక్క నీతిబాహ్య ప్రవర్తన కారణంగా సంభాజీ తరువాత మరాఠా పక్షంలోకి తిరిగి వచ్చాడు. సంభాజీకి వ్యతిరేకంగా ఉన్న వ్యక్తులు వ్రాసినందున, అతని గురించిన చాలా ప్రాథమిక చారిత్రక ఆధారాలు వివాదాస్పదమని ఆయన



ఇంకా పేర్కొన్నారు. గజానన్ మెహెందలే, సంభాజీ తన తండ్రి నుండి దూరం కావడానికి గల కారణం అనిశ్చితంగా ఉందని భావిస్తారు.

(ఇంకా ఉంది )

## ఉపాధ్యాయులకు



# తరగతి గదే ఒక ప్రయోగశాల

మీలో చాల మంది చక్కగా ప్రయోగ శాలలో సైన్సు ప్రయోగాలను విద్యార్థులకు సులభంగా వివరిస్తూ ఉంటారు . వాటిని అక్షరబద్ధం చెయ్యండి . ఒకటి రెండు బొమ్మలు( ఫోటో తీసి ) కలిపి మాకు పమపండి .ఉత్తమమైన ప్రయోగాన్ని ప్రచురించటమే కాక బహుమతి కూడా గెలుచుకొండి .

మీ పేరు :

పాఠశాల చిరునామా :

ప్రయోగం పేరు :

ప్రయోగం వివరణ :

ప్రయోగం బొమ్మలు :



చివరగా ప్రయోగం మీ సొంతమని హామీ పత్రం తప్పనిసరి . ఎదో ఒక బొమ్మలో మీరు ఉండేటట్లు చుడండి .

మీలో చాల మంది చక్కగా ప్రయోగ శాలలో సైన్సు ప్రయోగాలను విద్యార్థులకు సులభంగా వివరిస్తూ ఉంటారు .మీరు కనుక మీ పాఠశాలలో సైన్సు ఎక్సిబిషన్ నిర్వహించే ఉద్దేశ్యం ఉంటె మాకు తెలియ చెయ్యండి . మీకు ప్రోత్సాహం ఇవ్వటమే కాకుండా , మీ ప్రదర్శనకు సంబంధించిన వార్తలను ఫోటోలతో ఉచితంగా పత్రికలో ప్రచురిస్తాము .

మీ విద్యార్థులకు ఆధునిక సాంకేతిక అంశాలపై అవగాహనా లేదా ?అటువంటి కార్యక్రమం నిర్వహించాలని అనుకుంటున్నారా ? అయితే మాకు రాయండి , కృత్రిమ మేధ, రాకెట్ ప్రయోగాలు , బయోటెక్నాలజీ ..ఇలా వివధ రంగాలలో నిష్ణాతులైన వారిచే ఉచితంగా అవగాహనా కార్యక్రమం నిర్వహిస్తాము .పూర్తిగా ఉచితం ..ఎటువంటి రుసుము అవసరం లేదు .

# వివిధ టూత్‌పేస్ట్‌ల సామర్థ్యం తెలుసుకోండి

## వివిధ బ్రాండ్ల టూత్‌పేస్ట్‌ల తయారీదారులు తమ ఉత్పత్తులను పళ్లను తెల్లగా చేయడం, పాచి పట్టకుండా నివారించడం, రుచి, పళ్లను రక్షించడం మరియు బ్యాక్టీరియాను చంపడం వంటి గుణాలతో ప్రచారం చేస్తారు.

ఇన్ని రకాల పరస్పర విరుద్ధమైన వాదనలు ఉండటంతో, ఏ టూత్‌పేస్ట్ నిజంగా పనిచేస్తుందో నిర్ధారించడం కష్టంగా ఉంటుంది. ఈ ప్రాజెక్ట్‌లో, ఆహారపు రంగులను తొలగించి, దంతాలను తెల్లగా చేయడంలో ఏ టూత్‌పేస్ట్ మరింత ప్రభావవంతంగా ఉంటుందో మీరు తెలుసుకుంటారు.

ముందుగా, మీరు ఏ బ్రాండ్ల టూత్‌పేస్ట్‌లతో ప్రయోగం చేయాలనుకుంటున్నారో ఎంచుకోండి. మీ ప్రయోగం కోసం కనీసం రెండు వేర్వేరు బ్రాండ్ల టూత్‌పేస్ట్‌లను ఎంచుకోవాలి. మెరుగైన ఫలితాల కోసం, నాలుగు లేదా ఐదు వేర్వేరు బ్రాండ్ల టూత్‌పేస్ట్‌లనుతీసుకుంటే మంచిది .

ప్రతి టూత్‌పేస్ట్ బ్రాండ్‌కు కంపెనీ వెబ్‌సైట్ ఉందో లేదో చూడండి .. అలాగే, టూత్‌పేస్ట్‌ల గురించి ఉపయోగకరమైన సమాచారాన్ని కనుగొనడానికి వెబ్‌లో "టూత్‌పేస్ట్ పదార్థాలు" మరియు ఇతర సంబంధిత పదాల కోసం శోధించండి.

మీరు కనుగొనగల సమాచార నమూనాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి:

టూత్‌పేస్ట్ మీ దంతాలను శుభ్రపరిచి, వాటిని ఆరోగ్యంగా ఉంచుతుంది. దంతాల మీద పేరుకుపోయిన పాచిని రుద్ది తొలగించే డిటర్జెంట్లు మరియు అబ్రేసివ్‌ల ద్వారా ఈ శుభ్రపరచడం జరుగుతుంది. సిలికా, సున్నపురాయి, అల్యూమినియం ఆక్సైడ్ మరియు వివిధ ఫాస్ఫేట్ ఖనిజాలు వంటివి ఈ అబ్రేసివ్‌లు.దంత క్షయాన్ని తగ్గించడానికి ఫ్లోరైడ్‌ను కూడా ఉపయోగిస్తారు.

చాలా టూత్‌పేస్ట్‌లు టైటానియం డయాక్సైడ్‌తో తయారు చేయబడతాయి, ఇది రూటైల్, ఇల్మెంటైల్ మరియు అనటాస్ అనే ఖనిజాల నుండి లభిస్తుంది. తెల్లటి పెయింట్‌ను తయారు చేయడానికి కూడా టైటానియం డయాక్సైడ్‌ను ఉపయోగిస్తారు.కొన్ని టూత్‌పేస్ట్‌లలోని మెరుపులు మైకా నుండి వస్తాయి, ఇది అనేక రాళ్లలో సాధారణంగా లభించే ఒక ఖనిజం.

శాశ్వత దంతాల సహజ రంగు ప్రధానంగా డెంటిన్ ద్వారా నిర్ణయించబడుతుంది, దానిపై ఉండే ఎనామెల్ యొక్క మందం మరియు పారదర్శకత ద్వారా ఇది సవరించబడుతుంది. దంతంలోకి లేదా దానిపైకి వివిధ రకాల వర్ణద్రవ్యాలు పేరుకుపోవడం వల్ల దంతాలు రంగు మారవచ్చు. రంగు మారడానికి గల ఇటువంటి కారణాలను సాధారణంగా వరుసగా అంతర్గత లేదా బాహ్య మరకలుగా వర్గీకరిస్తారు; ఇది మరక యొక్క మూలాన్ని సూచిస్తుంది. స్పష్టంగా, కొన్ని బాహ్య మరకలు ఎనామెల్ లోపాలు లేదా పగుళ్ల ద్వారా లేదా డెంటిన్ బయటపడటం వలన అంతర్గతంగా మారవచ్చు. చాలా బాహ్య మరకలు ఏర్పడిన పొరపై లేదా దానిలో పేరుకుపోయినట్లు కనిపిస్తాయి. ఇటువంటి రంగు మార్పుకు గల కారణం సరిగా అర్థం కాలేదు, కానీ ఆహారంలోని సమ్మేళనాలు లేదా పొగాకు నుండి వచ్చేవి అత్యంత సాధారణ రంగు కారకాలుగా పరిగణించబడతాయి.

పళ్లను తెల్లగా చేసే ఉత్పత్తులుగా గణనీయమైన సంఖ్యలో టూత్‌పేస్ట్‌లు అందుబాటులో ఉన్నాయి. వాటిలో చాలా వరకు, పంటి సహజ రంగును మార్చడం కంటే, బయటి మరకలను తొలగించే పదార్థాలను కలిగి ఉన్నట్లు కనిపిస్తాయి. బయటి మరకల తొలగింపును భౌతిక లేదా రసాయన పద్ధతుల ద్వారా సాధించవచ్చు. ఈ ప్రయోగంలో,

# ప్రయోగశాల

మరకలను తొలగించడంలో వివిధ టూత్‌పేస్ట్‌ల ప్రభావాన్ని మనం పరీక్షిస్తాము. టూత్‌బ్రష్ యొక్క యాంత్రిక చర్య , ఒత్తిడిని అనుకరించడానికి మనం గాజు పూసలను ఉపయోగిస్తాము.

ఈ ప్రయోగం కోసం గుండ్రని అడుగుభాగం ఉన్న కొన్ని తెల్లటి సిరామిక్ గిన్నెలు లేదా కప్పులను ఉపయోగించండి. అన్ని కప్పులలో సుమారు 1 / 3వ వంతు చిక్కటి టీ లేదా ఫుడ్ కలరింగ్‌తో నింపి, వాటిని ఆరనివ్వండి. దీనికి కొన్ని రోజులు పట్టవచ్చు; అయితే, కప్పులను వేడి ఓవెన్‌లో ఉంచడం ద్వారా మీరు ఈ ప్రక్రియను వేగవంతం చేయవచ్చు. అన్ని కప్పులు ఆరిన తర్వాత, ఇక్కడ వివరించిన విధంగా మీరు మీ ప్రయోగాన్ని ప్రారంభించవచ్చు:

మీరు పరీక్షించే ప్రతి టూత్‌పేస్ట్ కోసం రెండు లేదా మూడు రంగుల కప్పులను ఉపయోగించండి. ప్రతి కప్పులో మీరు పరీక్షించబోయే టూత్‌పేస్ట్ బ్రాండ్‌ను లేబుల్ చేయండి. అలాగే, నియంత్రణ కోసం కూడా అంతే సంఖ్యలో (రెండు లేదా మూడు) రంగుల కప్పులను ఉపయోగించండి. వాటినమీద "నియంత్రణ" అని రాసి పెట్టుకోండి

ప్రతి కప్పులో ( కంట్రోల్ కప్పులు మినహా ) ఒక గ్రాము టూత్‌పేస్ట్ వేయండి. మీ దగ్గర తూకం వేసే యంత్రం లేకపోతే, అన్ని కప్పులలో ఒకే పరిమాణంలో టూత్‌పేస్ట్ ఉండేలా చూసుకోండి మరియు ఆ పరిమాణం మీరు సాధారణంగా పళ్ళు తోముకోవడానికి ఉపయోగించే పరిమాణానికి సమానంగా ఉండాలి.


బ్రష్ ప్రభావానికి బదులుగా, ప్రతి కప్పులో ఒక చెంచా గాజు పూసలు (లేదా కాయధాన్యాలు లేదా చిన్న ప్లాస్టిక్ పూసలు ) కలపండి.ప్రతి కప్పులో గాజు పూసల మట్టం వరకు నీటిని పోయండి. అదనపు నీటిని పోయవద్దు, ఎందుకంటే కొన్ని పూసలు (కందిపప్పు లేదా ప్లాస్టిక్ పూసలు ) తేలిపోవచ్చు.కప్పులన్నింటినీ ఒక చదునైన ట్రేలో పెట్టండి. కప్పుల పైన మూతగా మరో ట్రేను బోర్లా పెట్టండి. రెండు ట్రేలను పట్టుకుని సుమారు ఒక నిమిషం పాటు ఊపండి. దీనివల్ల అన్ని కప్పులకు సమానంగా కదలిక అందుతుంది.

పై ట్రేను తొలగించండి. అన్ని కప్పులలోని పదార్థాలను ఖాళీ చేసి, వాటిని నీటి బకెట్‌లో ఉంచి కడగండి.అన్ని కప్పులను కంటితో పోల్చి, ఏ టూత్‌పేస్ట్ ఎక్కువ మరకలను తొలగించిందో చూడండి.ఎంత శాతం మరక తొలగిపోయిందో మీరు కంటితో చూసి నిర్ధారించుకోవచ్చు మరియు మీ ఫలితాలను పట్టికలో నమోదు చేసుకోవచ్చు.



# బొమ్మకు కథ

ఈ క్రింది బొమ్మకు  కథ రాసి పంపండి ఉత్తమమైన కథకు రూ 116 /-బహుమతి పొందండి నిబంధనలు :పది సంవత్సరాల పిల్లలకు మాత్రమే ,కథ కనీసం ప్రింటులో ఒక పేజి రావాలి కథ యుని కోడ్ లో టైపు చేసి పంపాలి ,చేతి రాత కథలు స్వీకరించబడవు పంపవలసిన చిరునామా sumathibalapatrika@gmail.com ఆఖరు తేది :15-02-2026



# బొమ్మలు వేసి పంపండి

## అంశం : దేవాలయం

నిబంధనలు :పది సంవత్సరాల పిల్లలకు మాత్రమే ,A4 సైజు పపెర్ మీద గీసి ఫోటో తీసి పంపండి

తల్లి తండ్రులు , ఉపాధ్యాయులు పిల్లలను పోటిలకు ప్రోత్సహించండి .పోటిలో గెలిచిన వారి ఫోటతో పాటు వారి తల్లి తండ్రుల , ఉపాద్యాయుల వివరాలు కుడా ప్రచురిస్తాము

పంపవలసిన చిరునామా

sumathibalapatrika@gmail.com

ఆఖరు తేది :15-04-2026

# పజిల్:

మూడు సింహాలు , మూడు మేకలు ఒక నది ఒడ్డున ఉన్నాయి .వాటిని పడవ ద్వారా నది అవతలి ఒడ్డుకు  చేర్చాలి .

నియమాలు :1. మేకలకంటే సింహాలు ఎక్కువ ఉంటె సింహాలు మేకల్ని తింటాయి

2. పడవలో ముగ్గురు మాత్రమే ప్రయాణించవచ్చు


వివరంగా మీ సమాధానం రాయండి .ఉత్తమ సమాధానానికి 116/– బహుమతి పొందండి .


ఆఖరు తేది :15-04-2026

# బొమ్మల కథ



## ఆలీబాబా 40 దొంగలు







బాగ్దాద్ పట్టణం లో ఖాసిం ,ఆలీబాబా అనే ఇద్దరు అన్నదమ్ములు ఉండేవాళ్ళు . ఖాసిం ధనవంతుడు కాగా ఆలీబాబా పేదవాడిగా గిలిపోయాడు .

# బొమ్మల కథ



ఆలీబాబా రోజూ అడవికి వెళ్లి అక్కడ కట్టెలు కొట్టి తీసుకువచ్చి పట్టణం లో అమ్మి జీవనం సాగిస్తూ ఉండేవాడు





ఆలీబాబా ఒక రోజు అడవికి వెళ్లి కట్టెలు కొడుతూ ఉండగా ,అతనికి ఒక  దృశ్యం కళ్ళ బడింది

# బొమ్మల కథ




ఒక 40 మంది బందిపోటు దొంగలు గుర్రాల మీద వేగంగా రావటం గమనించాడు . వారందరూ ఒక కొండ గుహ దగ్గరకు వచ్చి ఆగారు .

వాళ్ళ నాయకుడు మిగిలిన వారిని అక్కడే ఉండమని సైగ చేసి తను మాత్రం ముందుకు వెళ్ళాడు



# తప్పులు  కనిపెట్టండి ..


1965
DRUGS
AND SHOES
BARBER
HARDWERE
LAWN MOWERS
NAILS SAWS
ONE WAY
PIZ ZA
PI ES
RAIL WAY
CROSSING
ELITE FLOURS
MAIL DROP

# కనుక్కోండిచూద్దాం

**దొర గారికి నిధిని చేరే మార్గం చూపండి ....**



# రంగులు వేయండి

